## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం


Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:136 | గురువారం డిసెంబర్ 11 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# 'మీ డబ్బు.. మీ హక్కు'

**అన్‌క్లెయిమ్డ్ మనీ సొంతం చేసుకోండి** | **ప్రధాని మోడీ మరోమారు పిలుపు**



అన్ క్లెయిమ్డ్ ఆస్తు విషయంలో ఆర్‌బిఐ ఇటీవలే మార్గదర్శకాలను జారీ చేసింది. దీంతో ప్రజల్లో కొంత చైతన్యం వచ్చింది. ఇప్పుడు ప్రధాని మోడీ కూడా తనవంతుగా ప్రచారం మొదలు పెట్టారు. ఇది ప్రజలకు మేలు చేస్తుందన్న భావనలో ఆయన ప్రకటన చేశారు. క్లెయిమ్ చేయని ఆస్తుల గురించి ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం 'లింక్డిన్' ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. మరిచిపోయిన, క్లెయిమ్ చేయని నగదును దక్కించుకునేందుకు ఇది మంచి అవకాశమని పేర్కొన్నారు అందుకోసం 'మీ డబ్బు.. వివరాలు 2 లో..

# ఎన్నికల నిర్వహణకు సర్వసిద్ధం

- తొలి విడతలో మొత్తం 189 మండలాలు
- 4,236 గ్రామపంచాయతీలు, 37,440 వార్డులు
- రాష్ట్రవ్యాప్తంగా 37,562 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు
- తొలి విడతలో ఓటేయనున్న 56,19,430 మంది ఓటర్లు
- గ్రామాల్లో భారీగా బందోబస్తు ఏర్పాటు
- ఉదయం 7 నుంచి 1 గంటవరకు పోలింగ్
- మధ్యాహ్నామే ఓట్ల లెక్కింపు...ఫలితం ప్రకటన
- వివరాలు వెల్లడించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని

తెలంగాణ రాష్ట్రంలో తొలి విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు రంగం సిద్ధం అయ్యింది. ఇప్పటికే జోరుగా ప్రచారం నిర్వహించిన అభ్యర్థులు నేటి ఎన్నికల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. గతంలో ఎప్పుడూ లేనంతగా పంచాయితీ ఎన్నికల్లో పోటీ పెరిగింది. వివరాలు 2 లో..

## తిరుమలలో దుపట్టా మోసం

- దర్యాప్తు ప్రారంభించిన ఏసిబి
- విరుద్ధంగా వ్యవహరించిన నాటి మండలి
- మండిపడ్డ డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్



2లో


## కాలేజీ భవనంపై నుంచి కిందపడ్డ విద్యార్థి

తీవ్ర గాయాలతో ఆస్పత్రికి తరలింపు



2లో

# ఉస్మానియా వర్సిటీకి మహర్దశ





- వెయ్యికోట్లు విడుదలకు సిఎం రేవంత్ అంగీకారం
- వెంటనే విడుదలకు విద్యాశాఖ ఉత్తర్వులు
- అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధికి కంకణం
- తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియాదే కీలకం
- ధైర్యంతో కాదు...గుండెనిండా ప్రేమతో ఇక్కడికి వచ్చా
- చదువు రాకున్నా..చదువు విలువ తెలిసినోడిని

ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దాలనే సంకల్పంతో వచ్చానని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ తొలి,మలి దశ ఉద్యమాలకు ఉస్మానియానే కేంద్రమని అన్నారు. ఎన్నో ఉద్యమాలకు ఇది వేదికగా నిలిచిందన్నారు. ఆధిపత్యానికి వ్యతిరేకంగా తెలంగాణలో అనేక పోరాటాలు వచ్చాయి. నిజాం, రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం జరిగింది. సామాన్యులైన చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య.. దొరలపై పోరాడారు. ఉమ్మడి రాష్ట్రంలో న్యాయం జరగలేదని తెలంగాణ ఉద్యమం వచ్చింది. ఉద్యమాన్ని ఉస్మానియా నుంచే విద్యార్థులు ప్రారంభించారు. గతంలో ఈ వేదిక నుంచే స్వరాష్ట్ర ఆకాంక్షను విద్యార్థులు బలంగా వినిపించారు. పోరాడి సాధించిన రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలు నెరవేరాయా.. లేదా.. అని ఇక్కడే తెలుసుకోవాలని అనుకున్నానని అన్నారు. బుధవారం ఉస్మానియా వర్సిటీని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఓయూకు రూ.1000 కోట్ల నిధులను సీఎం విడుదల చేశారు. వివరాలు 2 లో..

# పల్లెలే దేశానికి వెన్నెముక

## అధికారుల పనితీరుతోపే గ్రామాల పటిష్టం



- ఏపీలో అనేక సంస్కరణలు తీసుకు వస్తున్నా
- ప్రతిభ ఆధారంగా పంచాయితీరాజ్ ఉద్యోగుల ప్రమోషన్లు
- ఆదాయవనరులు పెంచడంలోనూ ఉద్యోగులే కీలకం
- పంచాయితీరాజ్ ఉద్యోగుల సమావేశంలో డిప్యూటి సిఎం పవన్

అమరావతి,డిసెంబర్10: పల్లెలే దేశానికి వెన్నెముక అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. పల్లెల కోసమే పంచాయతీరాజ్ శాఖ తీసుకున్నా. పదేపదే సమీక్షలు నిర్వహించి సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నా అని అన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ సహకారం, సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఏపీలో అనేక సంస్కరణలు తీసుకు వస్తున్నామని.. అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఇప్పుడు సంస్కరణల ద్వారా పదోన్నతలు ఎలా వచ్చాయో అందరికీ బాగా తెలుసన్నారు. మంగళగిరిలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ఉద్యోగులతో ఆయన మాటామంతీ నిర్వహించారు. ఉద్యోగులు శాఖాపరమైన సమస్యలను పవన్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఆయన మాట్లాడారు. పంచాయతీరాజ్ శాఖలో పదోన్నతులు ఇవ్వకపోవడం సరికాదనిపించింది. వివరాలు 2 లో..

# సిఎం సహాయనిధి పంపిణీలో కొత్త రికార్డు

రెండేళ్లలో **రూ.1,685.79 కోట్ల సహాయం అందజేత**

తెలంగాణలో ముఖ్యమంత్రి సహాయ నిధి పంపిణీలో రాష్ట్ర ప్రభుత్వం కొత్త రికార్డు సృష్టించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గత రెండేళ్లలో పేద, మధ్యతరగతి ప్రజలకు ఎప్పుడూ లేని స్థాయిలో వైద్య సహాయం అందింది. 2023 డిసెంబర్ 7 నుంచి 2025 డిసెంబర్ 6 వరకు మొత్తం 3,76,373 మంది లబ్దిదారులకు రూ.1,685.79 కోట్ల సహాయం అందజేశారు. గతంలో 2014 నుంచి 2024 వరకు సంవత్సరానికి సగటున రూ.450 కోట్లు మాత్రమే సహాయ నిధి ద్వారా పంపిణీ కాగా, ప్రస్తుత ప్రభుత్వం రెండు సంవత్సరాల్లో సగటున సంవత్సరానికి రూ.850 కోట్ల మేర నిధులు వెచ్చించడం గమనార్హం.ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రజలకు రెండు విధాలుగా వైద్య సహాయం అందుతోంది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స కోసం ముందుగానే ఖర్చు భరించే లెటర్ ఆఫ్ క్రెడిట్ విధానం ద్వారా 27,421 మంది లబ్దిదారులకు రూ.533.69 కోట్ల సహాయం అందింది.

# ఫ్రస్టేషన్‌లో కూకట్‌పలి ఎమ్మెల్యే మాధవరం

## అన్ని ఆరోపణలకు ఆధారాలతో సమాధానమిస్తా..

### మీడియా సమావేశంలో జాగృతి అధ్యక్షురాలు కవిత



2లో

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తనను వ్యక్తిగతంగా టార్గెట్ చేయటం ఆయన ఫస్ట్రేషన్‌ను బయట పెడుతోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. ఆయన చేసిన అన్ని ఆరోపణలకు ఆధారాలతో సహా వివరణ ఇస్తానన్నారు. కూకట్‌పల్లిలో 15 ఏళ్లుగా ఉన్న సమస్యలనే తాను చెప్పానని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడిన మాటాలకు ఫీలయ్యేది లేదని... ప్రజలు అన్నీ గమనిస్తున్నారని అన్నారు. జాగృతి జనం బాటలో భాగంగా ఐదు రోజుల పాటు హైదరాబాద్ జిల్లాలో పర్యటిస్తామని తెలిపారు. నేడు కంటోన్మెంట్‌లోని బోయినపల్లి గవర్నమెంట్ స్కూల్‌ను సందర్శించినట్లు చెప్పారు.

# ఉస్మానియా వర్సిటీకి మహర్దశ

మొదటి పేజీ తరువాయి

ఈ నిధులను విద్యార్థులకు అంకితం చేశారు. అలాగే, ఓయూ అభివృద్ధికి రూ.45 లక్షల చెక్కు పూర్వ విద్యార్థులు అందజేశారు. అనంతరం ఆర్ట్స్ కాలేజీ భవనం దగ్గర 'సర్వం సిద్ధం' పేరుతో నిర్వహించిన సభలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. స్వరాష్ట్ర ఆకాంక్షను బలంగా ఉస్మానియా యూనివర్సిటీ వినిపించిందని తెలిపారు. భవిష్యత్తు ప్రణాళికలపై చర్చించడానికి ఓయూకు వచ్చానని వివరించారు. గతంలో ముఖ్యమంత్రులను అడ్డుకున్న చరిత్ర ఉందని ప్రస్తావించారు. మీరు ఎందుకు ఓయూకు వెళ్లే ధైర్యం చేస్తున్నారని కొంతమంది తనతో అన్నారని గుర్తుచేశారు. మీరిచ్చే సూచనలు, మేధావులు ఇచ్చే సలహాలతో ఓయూను అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దుతానని స్పష్టం చేశారు. విద్యార్థులకు తమ ప్రభుత్వం అండగా ఉండాలనే ఓ ఆలోచనతో ఇక్కడకు వచ్చానని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ధైర్యంతో కాదని.. విద్యార్థుల గుండెల నిండా ఉన్న అభిమానంతో ఆర్ట్స్ కాలేజీ వద్దకు వచ్చానని వ్యాఖ్యానించారు. తమ ప్రసంగాలు చదువుకొని కాదని.. తన మనసులో ఉన్నది చెప్పాలని ఇక్కడకు వచ్చానని చెప్పుకొచ్చారు. పురాతన యూనివర్సిటీలో ఉస్మానియా ఒకటని వివరించారు. ఉస్మానియా యూనివర్సిటీకి గొప్ప చరిత్ర ఉందని అభివర్ణించారు. ఇక్కడకు రావాలంటే ధైర్యం కాదని.. అభిమానం కావాలని చెప్పుకొచ్చారు. తెలంగాణలో చదువు లేకున్నా ఆధిపత్యాన్ని సహించరని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ప్రాంతానికి ఒక చైతన్యం, పౌరుషం ఉంది. ఎందరో ఓయూ విద్యార్థులు రాష్ట్రం కోసం ఆయుధాలతో అడవిబాట పట్టారు. గద్దర్, జార్జిరెడ్డి, పీవీ నరసింహారావు వంటి ఎంతోమంది ప్రముఖులను ఈ యూనివర్సిటీ ఇచ్చింది. బడికి వెళ్లని ఓ పేదింటి బిడ్డ అందెశ్రీ.. జయజయహే తెలంగాణ నినాదాన్ని అందించారు. సమాజానికి ఏ సమస్య వచ్చినా ఈ యూనివర్సిటీ
విద్యార్థులు కదం తొక్కారు. రాష్ట్రం ఏర్పడ్డాక ఎవరి ఆస్తిలో వాటా అడగలేదు.. కేవలం స్వేచ్ఛ, సమాన అవకాశాలు మాత్రమే అడిగారు. మీరు ఎదిగేందుకు ఈ ప్రభుత్వం స్వేచ్ఛను ఇస్తుంది. ప్రపంచానికే మీరు దిక్సూచిగా మారాలి. ఎవరి గురించీ రాజకీయ వ్యాఖ్యలు చేయాలనుకోవడం లేదు. కొందరు రెండేళ్లుగా మాట్లాడుతున్నారు. నేను గుంటూరులో చదువుకోలేదు.. గూడుపుఠాణీలు చేయలేను. గుంటూరులో చదువుకున్న వాళ్లు బెంజ్ కారులో వెళ్లి పేదరికం గురించి తెలుసుకుంటారు. గుంటూరు, పుణె, అమెరికాలో చదువుకున్నాం అని ఉపన్యాసాలు ఇవ్వడం ద్వారా ఏం చెప్పాలని అనుకుంటున్నారు? నాకు భాష సరిగా రాకపోవచ్చు.. కానీ పేదవాడిని అర్థం చేసుకునే భాష వచ్చు. పేదవాడి బిడ్డ చదువుకుంటే ఎలాంటి ప్రయోజనం ఉంటుందో నాకు తెలుసు. పేదలు, నిస్సహాయులకు అండగా ఉండేలా చర్యలు చేపడుతున్నాం. నేను ఫాంహౌస్‌లు కట్టించుకోలేదు.. సాధారణంగానే ఉన్నా. రాష్ట్ర ముఖ్యమంత్రిగా, మీ సోదరుడిగా ఈ ఆర్ట్స్ కాలేజీ ముందు నిలుచున్నా. చరిత్రలో సజీవంగా నిలబడే కార్యక్రమాలు చేయాలని అనుకుంటున్నా. జయజయహే తెలంగాణ గీతం, తెలంగాణ తల్లిని ఆవిష్కరించుకున్నాం. వర్గీకరణ ద్వారా దళితుల సమస్యను శాశ్వతంగా పరిష్కరించాం. జనగణనలో కులగణన చేపట్టి వందేళ్ల సమస్యను పరిష్కరించాం. ప్రభుత్వం దగ్గర పంచేందుకు డబ్బు లేదు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తామన్నారు.. గత పదేళ్లలో ఎవరికైనా ఇచ్చారా? భూములు ఉన్న ఆసాములు కూడా వెనుకబాటుతనంతో బాధపడు తున్నారు. దాన్ని నిర్మూలించాలంటే ప్రతి గ్రామంలో విద్యావకాశాలు పెంచాలి. నాణ్యమైన విద్య, స్కిల్స్‌ను అందించేందుకు కృషి చేస్తున్నాం. విద్య ఒక్కటే మన ఆత్మగౌరవాన్ని పెంచుతుందన్నారు.
విద్యాలయాల్లో కుల వివక్ష ఉండకూడదనే యంగ్ ఇండియా స్కూల్స్‌లో అందరూ కలిసి చదువుకునేలా చర్యలు చేపట్టాం. డబ్బు ఉన్నవాళ్లు ఎక్కడికి వెళ్లి అయినా చదువుకోగలరు. పేదింటి విద్యార్థులకు ఉస్మానియా యూనివర్సిటీ నాణ్యమైన విద్యను అందించాలి. మంజూరు చేసిన రూ.1000 కోట్లు డబ్బుగా కాదు.. భవిష్యత్తు తరాలకు పెట్టుబడిగా చూస్తున్నాం. ఉత్తుత్తి మాటలు చెప్పను.. మన చేనుకి చీడ పడితే ఏ మందు కొట్టాలో నాకు తెలుసు. నాకు ఇంగ్లీష్ రాదని వాళ్లు అనుకుంటున్నారు. చైనాకు కూడా ఆ భాష రాదు.. కానీ ఆ దేశం ప్రొడక్షన్ నిలిపివేస్తే అమెరికా కూడా విలవిలలాడుతుంది. భాష కేవలం కమ్యూనికేషన్ కోసం మాత్రమే.. అది నాలెడ్జ్ కాదు. రాష్ట్రానికి ఓయూ గుండెకాయ లాంటిది.

## కాలేజీ భవనంపై నుంచి కిందపడ్డ విద్యార్థి

### తీవ్ర గాయాలతో ఆస్పత్రికి తరలింపు

మొదటి పేజీ తరువాయి

తిరుపతి,డిసెంబర్10: చంద్రగిరి మండలం అగరాల సమీపంలో ఉన్న ఓ ప్రైవేటు కాలేజ్‌లో విషాద ఘటన చోటు చేసుకుంది. ఓ విద్యార్థి కాలేజ్ భవనంపై నుంచి వెనుక వైపున ఉన్న పైపుల సాయంతో కిందకు దిగేందుకు ప్రయత్నించాడు. అయితే పట్టుతప్పి సదరు విద్యార్థి కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే గుర్తించిన కాలేజీ యాజమాన్యం విద్యార్థిని హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. పై నుంచి కింద పడటంతో విద్యార్థి చెవి, ముక్కు, నోటి నుంచి రక్తస్రావం ఎక్కువ కావడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లాడు.తిరుపతి అమరా ఆస్పత్రిలో విద్యార్థికి చికిత్స అందుతున్నట్లు సమాచారం. అయితే అతడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. గాయపడ్డ విద్యార్థి ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్న మహీధర్ రెడ్డిగా గుర్తించారు. అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గం కలికిరి మండలానికి చెందిన వ్యక్తిగా సమాచారం. ఈ ఘటనపై విద్యార్థి తల్లిదండ్రులకు కళాశాల సిబ్బంది సమాచారం అందించింది. వెంటనే వారు ఆస్పత్రికి చేరుకుని తమ బిడ్డ పరిస్థితి గురించి తెలిసి కన్నీరుమున్నీరుగా విలపించారు. విషయం తెలిసిన వెంటనే చంద్రగిరి పోలీసులు అక్కడకు చేరుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అసలు విద్యార్థి భవనంపై నుంచి పైపులు పట్టుకుని కిందకు ఎందుకు దిగాల్సి వచ్చింది?... అసలు ఏం జరిగింది అనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. అయితే కాలేజ్ విద్యార్థి ఒక్కసారిగా పై నుంచి కిందపడి తీవ్రంగా గాయపడటంతో తోటి విద్యార్థులు కూడా తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.

# ఫ్రస్టేషన్‌లో కూకట్‌పలి ఎమ్మెల్యే మాధవరం

మొదటి పేజీ తరువాయి

మన ఊరు– మన బడి కార్యక్రమంలో భాగంగా ఈ స్కూల్‌ను బాగు చేశారని.. కానీ కాంపౌండ్ వాల్, సీసీ కెమెరాలు లేవన్నారు. వాటిని తాము ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ స్కూళ్లోనే అంగన్ వాడీని కూడా కలిపారని... కానీ అంగన్‌వాడీలో హెల్పర్లు లేరన్నారు. జనం బాటలో భాగంగా విద్య, వైద్యం మీద ఫోకస్ పెట్టామని వెల్లడించారు. స్కూల్స్, హాస్పిటల్స్‌లో మౌలిక వసతులు ఎలా ఉన్నాయన్నది పరిశీలిస్తున్నామన్నారు. ఇండ్లు, ఇళ్ల పట్టాలను లేని వారి సమస్యలు కూడా తెలుసుకుంటున్నామన్నారు. తమ వరకు చేయగలిగేది ఒక సంస్థగా చేస్తామని స్పష్టం చేశారు. టాప్ టెన్ విద్యార్థులకు జాగృతి తరఫున స్కాలర్ షిప్‌లు ఇస్తామని ప్రకటించారు.
ఏ జిల్లాకు వెళ్లినా ప్రజల నుంచి ఆదరణ, సమస్యలు పరిష్కరించే అవకాశం ఉంటోందన్నారు. ప్రజల సమస్యలను వీలైనంతగా పరిష్కరిస్తామని ప్రకటించారు. గత ప్రభుత్వంలో తనను నిజామాబాద్‌కే పరిమితం చేశారని.. అప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా ఏం జరుగుతుందో చూడలేదన్నారు. తెలంగాణ వచ్చాక ఏం జరిగింది... ఏం జరగలేదన్నది జనం బాట కార్యక్రమం ద్వారా తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. తాము చేయగలిగేవి చేస్తామని... మిగిలిన సమస్యలపై ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. మంచిని మంచి, చెడును చెడు అనే అంటామని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో ప్రతిపక్షం పట్టించుకోవటం లేదని... పాలక పక్షం అసలే పట్టించుకుంట లేదని.. అందుకే జాగృతి జనం గళమై పనిచేస్తోందని కవిత పేర్కొన్నారు.

# పల్లెలే దేశానికి వెన్నెముక

మొదటి పేజీ తరువాయి

గత ప్రభుత్వంలో ప్రతి పోస్టుకు, బదిలీకి ఓ రేటు పెట్టారు. ఈ పద్ధతిని పూర్తిగా నిర్మూలించాలని చెప్పాను. పనులు చేసిన కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లుల చెల్లింపు చేయాలని ఆదేశించానని వెల్లడించారు. పంచాయతీరాజ్ అనుబంధ శాఖల్లో 2లక్షల మంది ఉద్యోగులు ఉన్నారు. సీనియారిటీ, సిన్సియారిటీ, పనితీరు ఆధారంగా పదోన్నతులు ఇవ్వాలని అధికారులకు చెప్పా. మంత్రులు, ఎమ్మెల్యేలు సిఫార్సులు కూడా ఆ పరిధిలో ఉంటేనే చెప్పాలని సూచించాను. 10 వేల మందికి పదోన్నతు లు కల్పించాం. పదోన్నతి వచ్చిన ఉద్యోగి ఇంట్లో పండుగ వాతావరణం ఉంటుంది. జీతాలు ఇంకా పెరగాలంటే రాష్ట్ర ఆదాయం పెరగాలి. ఆదాయం పెంపుపై అధికారులు దృష్టి పెట్టాలని అన్నారు. శశిభూషణ్‌కుమార్, కృష్ణతేజ, వెంకటకృష్ణ వంటి అధికారుల కృషి ప్రశంసనీయం. నా తండ్రి కూడా ప్రభుత్వ ఉద్యోగే.. అందుకే ఉద్యోగులపై సానుకూల భావన ఉందని పవన్ అన్నారు. కొన్ని సందర్భాల్లో నిర్ణయం తీసుకుంటే తప్పు.. తీసుకోకుంటే ఒప్పు అయిన పరిస్థితులు ఎదురయ్యాయని చెప్పుకొచ్చారు. అయినా కూడా తన పని తాను చూసుకుంటూ ముందుకు వెళు తున్నట్లు తెలిపారు. డిప్యూటీ సీఎంగా తన సొంత తెలివి తేటలు ఏమీ కూడా వాడడంలేదన్నారు. బలమైన అధికారులు తనతో ఉన్నారని.. రిఫామ్స్ తీసుకువచ్చి పనిచేశారని అన్నారు. గతంలో చాలా అంశాల్లో పారదర్శకత లేదని తన దృష్టికి తీసుకు వచ్చారని.. సమీక్షల సమయాల్లో చిన్న చిన్న మార్పులు తీసుకువచ్చి పని చేయడం ద్వారా మంచి ఫలితాలు సాధించామని తెలిపారు. తన తండ్రి ఒక ప్రభుత్వ ఉద్యోగి అని.. తనకు ఉద్యోగులంటే ఎనలేని గౌరవం ఉందని పేర్కొన్నారు. ఇంట్లో, ఆఫీసుల్లో ఉద్యోగులకు ఉండే సాధక బాధకాలపై తనకు అవగాహన ఉందని చెప్పుకొచ్చారు. ఉద్యోగులకు ఏమి చేయాలని ఆలోచన చేస్తే.. రిఫామ్స్ తేవాలని అధికారులు చెప్పారని అన్నారు. కష్టపడి పని చేసే వారికి ఎదుగుదల ఎంతో ముఖ్యమని భావించి అమలు చేశామని డిప్యూటీ సీఎం అన్నారు. గత ప్రభుత్వంలో రోడ్లు, మౌలిక వసతులను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. వారు ఉద్యోగుల ఇబ్బందులను కూడా కనీసం పట్టించుకోలేదన్నారు. తాము ఉద్యోగుల ఇబ్బందులు, గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రణాళికలు అమలు చేశామని తెలిపారు. పంచాయతీరాజ్ శాఖలో దాదాపు రెండు లక్షల మంది అవుట్ సోర్సింగ్‌లో ఉన్నారని.. వీరికి పదోన్నతలు ఎలా చేయాలనే అంశంపై మాట్లాడితే వెంకటకృష్ణ వెనెముకలాగా పనిచేశారని తెలిపారు. నేటికీ మన దగ్గర వ్యవస్థలు బలంగా ఉన్నాయంటే వెంకట కృష్ణ, శశిభూషణ్ లాంటి అధికారులు ఉండటమే కారణమని చెప్పారు. ఇదంతా ఒక్కరు చేసింది కాదని.. అందరూ సమిష్టిగా అధికారుల సమూహం పని చేయడం ద్వారానే ఈ ఫలితాలు వచ్చాయన్నారు. తాను ఎక్కడా జోక్యం చేసుకోలేదని.. క్లీన్ గవర్నెన్స్ కావాలని మాత్రమే అధికారులకు చెప్పానని తెలిపారు. తన తండ్రి తాలూకా అనుభవం తనకు పని చేసింది కాబట్టే.. సీనియారిటీ, క్యాపబులిటీ చూడాలని మాత్రమే చెప్పానన్నారు. బదిలీలు, పదోన్నతులపై అనేక మంది మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా సిఫార్సు లెటర్లు ఇచ్చారని.. అయితే వారు సిఫార్సు చేసిన అధికారికి అర్హత ఉంటేనే చేయాలని స్పష్టంగా చెప్పామన్నారు. ఉమ్మడి ఏపీలో కూడా ఈ విధానం అమలు కాలేదని.. ఈ కూటమి ప్రభుత్వంలోనే సాధ్యం అయ్యిందని పవన్ చెప్పారు. పూర్తి పార్దదర్శకంగా పదోన్నతలు చేశామన్నారు. ఇదే స్ఫూర్తితో గ్రామాలలో మంచి సేవలు అందించాలని కోరుతున్నామన్నారు. ప్రతి ఒక్కరూ కూడా సంపదను పెంచిన తర్వాత హక్కుల గురించి, జీతాల పెంపు గురించి మాట్లాడాలని ఉద్యోగులకు తెలిపారు. ఆర్థిక వ్యవస్థ గాడిన పడకుండా.. అన్నీ ఒకేసారి చేయలేం అనేది గుర్తించాలని పవన్ అన్నారు. గ్రూప్ 1 ద్వారా ఎంపీడీఓలు, డీడీలుగా పదోన్నతిని చట్టబద్ధంగా అమలు చేశామని అన్నారు. సీఎం చంద్రబాబు సహకారం వల్లే నేడు ఇంతమందికి పదోన్నతులు కల్పించకలిగామన్నారు. పంచాయతీ కార్యదర్శి పేరును.. పంచాయతీ డెవలప్ మెంట్ ఆఫీసర్‌గా మార్చామని.. 73వ రాజ్యాంగ సూర్తితో గ్రామాలలో డీడీఓ కార్యాలయాలను ప్రారంభించా మన్నారు. ఎంపీడీఓ కార్యాలయాల్లో పూర్తిస్థాయి సిబ్బందితో పని చేసేలా చేశామని చెప్పారు. అన్ని స్థాయిల ఉద్యోగులు ఒకే చోట నుంచి పని చేసేలా సౌకర్యాలు కల్పించామన్నారు. మహిళలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వేధింపులు రాకుండా చూడాలని సూచించారు. ఉద్యోగులపై దాడి జరిగితే మాత్రం క్షమించేది లేదని.. వారి రక్షణ చాలా ముఖ్యమని స్పష్టం చేశారు. అది ప్రజాప్రతినిధి అయినా, రాజకీయ నేత అయినా చర్యలు తీసుకుంటామని అన్నారు. తన శాఖ పరిధిలో ఉన్న అధికారిని దూషిస్తే.. చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఉద్యోగులు, సిబ్బందికి ఎటువంటి ఇబ్బంది వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని పవన్ తెలిపారు. గ్రామాల అభివృద్ధిలో ఉద్యోగులదే కీలక బాధ్యత అని.. మరింత విస్తృతంగా సేవలు అందించాలని అన్నారు. ప్రస్తుతం తీసుకు వచ్చిన సంస్కరణలు నేడు ఆరంభం మాత్రమే అని.. ముందు ముందు చట్టబద్ధంగా మరిన్ని సంస్కరణలు చేస్తామని వెల్లడించారు. 'ప్రతి ఉద్యోగి నా శాఖల్లో నా కుటుంబ సభ్యుడే.. ప్రజలకు సేవలు చేయడం మీ వంతు.. మిమ్మల్ని మంచిగా చూడటం మా బాధ్యత. మీకు ప్రమోషన్లు వస్తే ఎంత ఆనందం చూపారో.. మీ వద్దకు వచ్చే పౌరుడు కూడా మీ సేవలు ద్వారా అంతే ఆనందం పొందాలి. తప్పు చేస్తే నాతో సహా ఎవరైనా శిక్షార్హులే అనేది అందరూ గుర్తుంచుకోండి. పంచాయతీరాజ్ శాఖలో పెండింగ్‌లో ఉన్న బిల్లులను ఆమోదించాలని కమిషనర్‌ను కోరుతున్నాను' అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు సర్వసిద్ధం

మొదటి పేజీ తరువాయి



తెలంగాణలో తొలి దశ గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ గురువారం జరగనున్నాయి. హైదరాబాద్‌లో ఎస్ఈసీ రాణి కుముదిని విలేకర్లతో మాట్లాడుతూ.. తొలి దశ పల్లె పోరుకు సర్వం సిద్ధం చేసినట్లు తెలిపారు. గురువారం ఉదయం 7.00 గంటల నుంచి ఈ పోలింగ్ ప్రారంభమవుతుందన్నారు. ఈ తొలి దశలో 56,19,430 మంది ఓటర్లు.. తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారని చెప్పారు. ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వెల్లడించారు. గురువారం జరగనున్న తొలి విడత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరగేలా విస్తృత చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. తొలి విడతలో మొత్తం 189 మండలాలు, 4,236 గ్రామపంచాయతీలు, 37,440 వార్డులు ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఉన్నాయి. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా 37,562 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయగా, తొలి విడతలో 56,19,430 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించు కోనున్నారు. వీరిలో 27,41,070 మంది పురుషులు, 28,78,159 మంది మహిళలు, 201 మంది ఇతరులు ఉన్నారు. తొలి విడతలో 395, రెండో విడతలో 495 గ్రామాల్లో ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయని చెప్పారు. ఇప్పటి వరకు తనిఖీల్లో రూ.8.2 కోట్లు సీజ్ చేశామని వివరించారు. 50వేల మంది సివిల్ పోలీసులు విధుల్లో ఉంటారని, 60 ప్లటూన్స్ బృందాలు బయటి నుంచి వచ్చాయని ఎస్ఈసీ తెలిపారు.ఎన్నికల నిర్వహణ కోసం సుమారు లక్ష మంది ఎన్నికల సిబ్బందిని నియమించామని కమిషనర్ తెలిపారు. ఇందులో 3,591 మంది రిటర్నింగ్ అధికారులు, 93,905 మంది పోలింగ్ సిబ్బంది ఉన్నారు. అలాగే ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించేందుకు 2,489 మైక్రో అబ్జర్వర్లను నియమించారు. పారదర్శకత కోసం 3,461 పోలింగ్ స్టేషన్లలో వెబ్‌కాస్టింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. మొత్తం 45,086 బ్యాలెట్ బాక్సులు వినియోగించనున్నారు. ఓటర్ సౌలభ్యం దృష్ట్యా 99 శాతం ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తయ్యిందని కమిషనర్ వెల్లడించారు. మిగతా ఓటర్లు 'టీఎస్ ఈ–పోల్ మొబైల్ యాప్' ద్వారా కూడా తమ ఓటర్ స్లిప్‌ను డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం ఉందన్నారు. అలాగే ఓటింగ్ కేంద్రం తెలుసుకునేందుకు అదే యాప్ ఉపయోగపడుతుందని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో భాగంగా ఇప్పటివరకు 3,214 ఎఫ్ఐఆర్లు నమోదు చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా.. 31,428 మందిని బైండోవర్ చేసినట్లు, 902 లైసెన్స్డ్ ఆయుధాల డిపాజిట్, రూ.7.54 కోట్ల
విలువైన నగదు, మద్యం, డ్రగ్స్, విలువైన లోహాల స్వాధీనం చేసినట్లు రాణి కుముదిని వెల్లడించారు. నిన్న సాయంత్రం నుంచే మద్యం దుకాణాలు మూసివేశామని ఆమె తెలిపారు. భద్రతా చర్యలలో భాగంగా 31 జిల్లాల అధికారులకు మేజిస్ట్రేట్ పవర్స్ ఇచ్చామని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్, రెవెన్యూ యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తోందన్నారు. ఎన్నికల ప్రచారం కూడా మంగళవారం సాయంత్రం 5 గంటలతో ముగిసింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఓటర్లకు విజ్ఞప్తి చేస్తూ, భయభ్రాంతులు లేకుండా ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య బలోపేతంలో ఓటు కీలకమని పేర్కొంటూ, గ్రామాల భవిష్యత్తు నిర్ణయంలో ఓటు శక్తిని గుర్తించాలని ఆమె అన్నారు. అబ్జర్వర్లు, మైక్రో అబ్జర్వర్లతో ఈ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద సీసీ కెమెరా ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈ ఎన్నికల విధుల్లో లక్ష మందికి పైగా సిబ్బంది పాల్గొనున్నారని వివరించారు. ఈ ఎన్నికల్లో ఓటర్లు 18 రకాల ఐడి కార్డులను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఏ రకమైన ఐడి కార్డును పోలింగ్ బూత్ అధికారులకు చూపించిన ఓటు వేయవచ్చునన్నారు. ఇక మంగవారం నుంచి ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో వైన్ షాపులన్నీ మూసి వేసినట్లు చెప్పారు. అన్ని జిల్లాల కలెక్టర్లకు మేజిస్ట్రియల్ పవర్స్ ఇస్తూ ఆదేశాలు జారీ చేసినట్లు ఎస్ఈసీ వివరించారు. బందోబస్తు, శాంతిభద్రతల అంశాన్ని పోలీసులు పరిశీలిస్తున్నారని చెప్పారు. పోలింగ్ పూర్తికాగానే కౌంటింగ్ జరుగుతుందన్నారు.

# తిరుమలలో దుపట్టా మోసం

మొదటి పేజీ తరువాయి



తిరుమల దేవస్థానంలో రూ.54 కోట్ల నకిలీ పట్టు దుపట్టా మోసం బయటపడింది. ఈ విషయమై ఏసీబీ దర్యాప్తు ప్రారంభించింది. దీంతో త్వరలోనే మరిన్ని వివరాలు బయటపడనున్నాయి. అయితే, తాజాగా దీనిపై ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించారు. ఓ జాతీయ మీడియాతో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. 'ఏదైనా దేవస్థానంలోకి వెళితే.. మీకు కొంత దుష్ప్రవర్తన కనిపిస్తుంది. పరకామణి విషయంలోనూ చాలా మంది చట్ట విరుద్ధంగా వ్యవహరించారు. టీటీడీలో ఎప్పటినుంచో కొంతమంది ఇష్టమెచ్చినట్లుగా చేశారు. ఈ మోసం ఇప్పుడు వెలుగులోకి రావడానికి ఏకైక కారణం.. మనకు బలమైన టీటీడీ బోర్డు, ప్రభుత్వం ఉండటమే. నేడు మనందరికీ ముఖ్యమంత్రి నుంచి మార్గదర్శకత్వం ఉంది. సరైన ప్రణాళికులతో ముందుకు సాగుతున్నాం. గతంలో మేము పుకార్లను మాత్రమే విన్నాం. ఇప్పుడు అక్కడ ఏం జరిగింది, ఏం చేశారో నిజాలు తెలుస్తున్నాయి. భారతదేశంలోని ఇతర మతాలతో పోలిస్తే.. ప్రభుత్వ చర్యలు, బహిరంగ ప్రకటనలకు సంబంధించి హిందువులను అవమానంగా చూస్తున్నారు. నేను గతంలో చెప్పినట్లుగా హిందువులను లక్ష్యంగా చేసుకుని నిలదీస్తున్నారు' అని ఉప ముఖ్యమంత్రి పవన్ చెప్పారు.

# 'మీ డబ్బు.. మీ హక్కు'

మొదటి పేజీ తరువాయి

మీ హక్కు' మూమెంట్‌లో పాల్గొనాలని సూచించారు. భారతీయ బ్యాంకుల్లో రూ.78 వేల కోట్లు, ఇన్సూరెన్స్ కంపెనీల్లో రూ.14 వేల కోట్లు, మ్యూచువల్ ఫండ్ కంపెనీల్లో రూ.3వేల కోట్లు, డివిడెండ్లు రూ.9వేల కోట్లు క్లెయిమ్ చేయకుండా ఉన్నాయని చెప్పారు. ఇటువంటి ఆస్తుల గురించి తెలుసుకునేందుకు సంబంధిత వెబ్‌సైట్లను ఆయన పంచుకున్నారు. ప్రతి పౌరుడు తనకు చెందిన సొమ్మును తిరిగి పొందేందుకే ఈ మూమెంట్‌ను ప్రారంభించినట్లు చెప్పారు. మర్చిపోయిన ఆస్తులను కొత్త అవకాశంగా మార్చుకోండి. ఈ మూమెంట్‌లో భాగం కండి. ఈ ఆస్తుల వివరాలు ప్రజలను ఆశ్చర్యపరుస్తున్నాయి. ఏదిఏమైనప్పటికీ.. ఇవన్నీ ఎన్నో కుటుంబాలు కష్టపడి కూడబెట్టిన పొదుపు, పెట్టుబడులను సూచిస్తున్నాయని ప్రధాని తన పోస్టులో రాసుకొచ్చారు. ఇప్పటికే రూ.2వేల కోట్ల విలువైన ఆర్థిక ఆస్తులను ఈ ఏడాది అక్టోబరు, నవంబరుల్లో అర్హులైన హక్కుదార్లకు అందించామని చెప్పారు. అనేక కారణాల వల్ల క్లెయిమ్ చేసుకోకుండా ఉన్న బ్యాంకు డిపాజిట్లు, బీమా, డివిడెండ్లు, షేర్లు, మ్యూచువల్ ఫండ్లు, పింఛన్ లాంటి ఆర్థిక ఆస్తులను సంబంధిత హక్కుదారులకు, చట్టబద్ధ వారసులకు అందించాలన్న లక్ష్యంతో 'యువర్ మనీ, యువర్ రైట్'
కార్యక్రమాన్ని అక్టోబరు 4న దేశవ్యాప్తంగా ప్రభుత్వం ప్రారంభించింది. ఇందులోభాగంగా ప్రజాప్రతినిధులు, జిల్లా పాలనా అధికారులు, ఆర్థిక సేవల అధికారులతో అక్టోబరు నుంచి డిసెంబరు 5 వరకు 477 జిల్లాల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటుచేసి.. ప్రజలకు అవగాహన కల్పించినట్లు రాజ్యసభలో కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరీ ఇప్పటికే వెల్లడించారు. ఆర్థిక సంస్థల్లో ఉండిపోయిన తమ ఆర్థిక ఆస్తులను పొందేందుకు అనుసరించాల్సిన విధివిధానాలను తెలిపి, సందేహాలను పరిష్కరించడంతో పాటు పలు అంశాలపై అవగాహన కల్పించే విషయాలను ప్రధాన ప్రాంతీయభాషల్లోనే అందించామని వెల్లడించారు. తక్కువ సమయం నిడివితో వీడియో సందేశాల ద్వారా విస్తృతంగా ప్రచారం కల్పించామని మంత్రి తెలిపారు. ఆర్‌బీఐ, సెబీ, ఐఆర్‌డీఏఐ, పీఎఫ్ఆర్‌డీఏ, ఐఈపీఎఫ్ఏ లాంటి ఆర్థిక రంగ నియంత్రణ సంస్థలు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నాయని వివరించారు. ప్రజలు తమ అన్ లకెయిమ్డ్ ఆర్థిక ఆస్తులను కనుగొనడంలో ఆర్‌బీఐ 'ఉద్గమ్', ఐఆర్‌డీఏఐ 'బీమా భరోసా', సెబీ 'మిత్రా' సమర్థంగా ఉపయోగపడుతున్నాయని మంత్రి తెలిపారు.

# బాల్యం నుంచే పిల్లలకు ఆధ్యాత్మిక చింతన అలవర్చాలి.

**●తాజా మాజీ మున్సిపల్ ఛైర్పెర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ గారు**

జగిత్యాల డిసెంబర్ 10 జన సముద్రం జిల్లా ప్రతినిధి





బాల్యం నుంచే పిల్లలకు ఆధ్యాత్మిక చింతన అలవర్చాలని శృంగేరీ శారద పీఠం ఆస్థాన పండితులు డాక్టర్ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రీ తాజా మాజీ మున్సిపల్ ఛైర్పెర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు.
జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక రెడ్డి ఫంక్షన్ హాల్లో మహాభారత ప్రవచన మహాయజ్ఞం 5 వ రోజు కార్యక్రమంలో జగిత్యాల తాజా మాజీ మున్సిపల్ ఛైర్పెర్సన్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మహాభారత ప్రవచన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శృంగేరీ శారద పీఠం ఆస్థాన పండితులు డాక్టర్ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రీ మాట్లాడుతూ మనకున్న కొద్ది సమయంలో భగవంతుని చింతనలో గడపాలన్నారు.వ్యర్థమైన విషయాలను వదిలి పెట్టాలని సూచించారు.పూజ గదిలో భగవంతుని ఎదురుగా కూర్చున్నప్పుడు మనస్సు ఆ దైవంపైనే ఉంచాలన్నారు.ప్రతి ఒక్కరూ భగవత్ చింతనకు కొంత సమయం కేటాయించుకోవాలని,ఆ సమయంలో ప్రళయం వచ్చినా భగవంతుడే పరిష్కారం చూపుతాడని నమ్మకం కలిగి ఉండాలన్నారు.తాజా మాజీ మున్సిపల్ ఛైర్పెర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూప్రతి ఒక్కరూ భక్తిభావాన్ని పెంపొందించుకుని ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలన్నారు.దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని, అందరూ భక్తిభావాన్ని పెంపొందించుకోవాలన్నారు.
బాల్యం నుంచే పిల్లలకు ఆధ్యాత్మిక చింతన అలవర్చాలని శృంగేరీ శారద పీఠం ఆస్థాన పండితులు డాక్టర్ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రీ తాజా మాజీ మున్సిపల్ ఛైర్పెర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. ఈసందర్భంగా అందరూ మహాభారత ప్రవచన మహాయజ్ఞం కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో టివి సూర్యం, వివిధ సత్సంగ్ బృందాలు, భక్తులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సులో పోయిన సొమ్ము భద్రం... బాధితులకు అందించిన సిబ్బంది

జన సముద్రం న్యూస్, కోహెడ, డిసెంబర్ 11:
(కోహెడ ప్రసాదరావు)




ఆర్టీసీ బస్సులో పోయిన సొమ్మును భద్రంగా బాధితులకు బుధవారం అప్పగించి ఔదార్యం చాటుకున్న డ్రైవర్ కండక్టర్ ల ఉదంతం ఇది.సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు హుస్నాబాద్ నుండి కోహెడ, వింజ పల్లి,వరికోలు మీదుగా కరీంనగర్ మూడు నాలుగు ట్రిప్పులుగా వెళ్తుంది. అయితే మంగళవారం రోజు మధ్యాహ్నం ట్రిప్పులో ప్రయాణికులు దిగిపోయిన తర్వాత ఒక చిన్నపాటి డబ్బా దొరకడంతో డ్రైవర్ ఉల్లి చంద్రమౌళి (కోహెడ) ,కండక్టర్ కరుణ లు తీసి పరిశీలించగా అందులో బంగారు పుస్తెలతాడు ఉండడం చూసి డిపో మేనేజర్ బి వెంకటేశ్వర్ కు అప్పగించారు. ఇదే రహదారి లోని పలు గ్రామాల్లో ఈ విషయం ఆరా తీయగా బుధవారం కోహెడ మండలం చెందిన బద్దం లక్ష్మి కి చెందిన పుస్తెలతాడుగా తెలిసింది. దీంతో వారిని హుస్నాబాద్ బస్ డిపోకు పిలిపించుకొని సుమారు మూడు లక్షల రూపాయల విలువ చేసే పుస్తెలతాడు లను బాధితురాలికి అధికారుల సమక్షంలో అందజేశారు. ఆర్టీసీ డ్రైవర్ చంద్రమౌళి, కండక్టర్ కరుణ లు నిజాయితీగా పోయిన సొమ్మును బాధితులకు అందజేయడం పట్ల ప్రయాణికులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ, వారిని అభినందిస్తున్నారు.

# హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

**●అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి సంతోష్ కుమార్**

జనసముద్రం న్యూస్ కోహెడ డిసెంబర్ 11:( కోహెడ ప్రసాదరావు)




మానవ హక్కులను పరిరక్షించే బాధ్యత అందరిదని సిద్దిపేట అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి ఎన్. సంతోష్ కుమార్ అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల లో బుధవారం జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా అవగాహన సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, సిద్దిపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ కే. సాయి మానస ఆదేశం మేరకు జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా లీగల్ అవేర్నెస్ సమావేశం నిర్వహించారు. మానవ హక్కులను పరిరక్షించే బాధ్యత అందరిదని అడిషనల్ సీనియర్ జడ్జీ సంతోష్ కుమార్ అన్నారు. సమాజంలో అందరూ స్వేచ్ఛగా బ్రతికేందుకు అవకాశం ఉందని, హక్కులను కాపాడాల్సిన బాధ్యత అందరిని, హక్కులను గౌరవించాల్సిన బాధ్యత కూడా ఉందని అన్నారు. మానవ హక్కులకు భంగం కలిగించిన పక్షంలో కఠిన చర్యలు ఉంటాయని, ఇలాంటి సమస్యలు ఎదురైన పక్షములో హ్యూమన్ రైట్స్ ను సంప్రదించాలని ఆయన సూచించారు. డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిహెచ్ శరత్ బాబు, హై స్కూల్ హెడ్ మాస్టర్, లీగల్ ఎయిడ్ సర్వీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# రేపు ఎన్నికల్లో పాల్గొనే పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేసిన ఏసీపీ వసుంధర యాదవ్.

జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి //గద్దల కళ్యాణ్...



పాల్గొన్న మధిర సర్కిల్ సిఐలు మధు, రమేష్. రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి
రేపు జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో విధులకు హాజరయ్యే పోలీసు సిబ్బందికి మధిరలో ప్రత్యేక బ్రీఫింగ్ సెషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన వైరా ఇంచార్జ్ ఏసీపీ వసుంధర యాదవ్ అధికారులు కట్టుదిట్టంగా పని చేయాలని సూచించారు.ఎన్నికలు శాంతియుతంగా సాగేందుకు ప్రతి పోలీసు అధికారి తన బాధ్యతను పూర్తిగా నిర్వర్తించాలని ఆమె ఆదేశించారు. వివాదాస్పద ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి సంఘటన జరిగినా వెంటనే పై అధికారులకు సమాచారాన్ని చేరవేయాలని చెప్పారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.అవసరమైన చోట వెంటనే స్పందించి ప్రజల్లో నమ్మకం కల్పించాలని ఏసీపీ సూచించారు.

# బబ్బూరి రాజలక్ష్మి పోశెట్టి గౌడ్ ఆశీర్వదించండి ఒక్కసారి ఛాన్స్ ఇవ్వండి..

**●అభివృద్ధి చేసి చూపిస్తా...**
**●గ్రామ అభివృద్ధి నా లక్ష్యం సేవ చేయడమే నా జీవిత ఆశయం....**
**●నిత్యం గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటా....**

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:





భువనగిరి మండలంలోని వా డాయిగూడెం గ్రామపంచాయతీ ఎన్నికల్లో బోనగిరి ఎమ్మెల్యే శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిబొబ్బురి రాజ్యలక్ష్మి పోశెట్టి గౌడ్ కత్తెర గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ
కాంగ్రెస్ ప్రభుత్వంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే అత్యధిక నిధులు తో గ్రామ అభివృద్ధి జరుగుతుందని అన్నారు గ్రామానికి అన్ని సహాయ సహకారాలు నిధులు కేటాయిస్తానని గ్రామం అభివృద్ధి చెందుతుందని ఉన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్లు ఉచిత కరెంటు, ఉచిత సన్న బియ్యం, 500 కి గ్యాస్ సిలిండర్, రైతు బీమా, అతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు, కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు.ఈ యొక్క అమూల్యమైన ఓటును బొబ్బూరి రాజలక్ష్మి పోశెట్టి గౌడ్ గారి కత్తెర గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలి కోరారు. గ్రామ అభివృద్ధి కోసం గ్రామంలో ఉన్న సమస్యల కోసం అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటా గ్రామానికి సేవ చేయడమే నా ఆశయమని నాకు ఒకసారి అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా నన్ను ఆశీర్వదించండి ఆదరించండి ఓట్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కోట పెద్ద స్వామి, గ్రామ శాఖ అధ్యక్షుడు సుమన్ శెట్ట, శెట్టి యాదగిరి యాదవ్ సుప్రీమ్, మహేందర్, గంగయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ భావితరం కోసం ఈ తరం యువత చేసిన ఈ కొత్త అవతారం



జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి //గద్దల కళ్యాణ్...
ఇల్లూరు గ్రామం లో సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా యువత సర్పంచ్ అభ్యర్థి గా పోటీ చేసిన ప్రతి ఒక్క అభ్యర్థి నీ గ్రామం తరపున ప్రశ్నిస్తూ వారి ఉద్దేశ్యాలు మరియు గ్రామానికి వారి ద్వారా చేయగలిగే పనులు మరియు అభివృద్ధి సాకారాలు ప్రతి ఒక్కరికి తెలియాలి అని మరియు పోటీ చేసిన ప్రతి ఒక్కరూ గెలిచాక వారు చెప్పిన మాటలకు కట్టుబడి ఉండేలా అభివృద్ధి కి తోడ్పడేలా ,విధంగా చేసిన ఈ కార్యక్రమం విజయవంతంగా మరియు గ్రామస్థుల అందరి మన్నన పొందడం అనేది చాలా మంచి స్ఫూర్తిదాయకం..

# ఆశీర్వదించండి ఒక్కసారి..అభివృద్ధి చేసి చూపిస్తా...

**●గ్రామ అభివృద్ధి నా లక్ష్యం సేవ చేయడమే నా జీవిత ఆశయం....**
**●నిత్యం గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటా....**

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:




భువనగిరి మండలంలోని చందుపట్ల గ్రామపంచాయతీ ఎన్నికల్లో బోనగిరి ఎమ్మెల్యే శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చిన్నం కృష్ణవేణి వెంకటేష్ కత్తెర గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ
కాంగ్రెస్ ప్రభుత్వంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే అత్యధిక నిధులు తో గ్రామ అభివృద్ధి జరుగుతుందని అన్నారు గ్రామానికి అన్ని సహాయ సహకారాలు నిధులు కేటాయిస్తానని గ్రామం అభివృద్ధి చెందుతుందని ఉన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్లు ఉచిత కరెంటు, ఉచిత సన్న బియ్యం, 500 కి గ్యాస్ సిలిండర్, రైతు బీమా, అతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు, కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు.ఈ యొక్క అమూల్యమైన ఓటును చిన్న కృష్ణవేణి వెంకటేష్ గారి కత్తెర గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలి కోరారు. గ్రామ అభివృద్ధి కోసం గ్రామంలో ఉన్న సమస్యల కోసం అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటా గ్రామానికి సేవ చేయడమే నా ఆశయమని నాకు ఒకసారి అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా నన్ను ఆశీర్వదించండి ఆదరించండి ఓట్లకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్టల వెంకటేష్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బింగి బిక్షపతి నరేష్ రెడ్డి,పులి రాజు చిన్నం రవి జముల్ల కుమార్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదరణ సేవ ఫౌండేషన్ లో జయంతి సందర్భంగా అన్నదానం.....

జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి //గద్దల కళ్యాణ్...




మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో లిఆదరణ సేవ ఫౌండేషన్ లో కుమారి చావలి వృషాంక జయంతి సందర్భంగా లిచావలి రామరాజు గారు న్యాయవాది మరియు చావలి వారి కుటుంబ సభ్యులు నాగవరప్పాడు వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి పండ్లు స్వీట్లు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందిఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి వృషా%శీ%క గారి జయంతిని స్మరించుకుంటూ భోజనం అందజేసిన రామరాజు గారికి చావలి కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు వృషాంక గారి పవిత్రాత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు ఈ కార్యక్రమంలో చావలి రామరాజు ఎర్రగుంట రమేష్ తలపురెడ్డి విష్ణున్ వర్ధన్ రెడ్డి పెరుగు సురేష్ కుమార్ చావలి నాగేశ్వరరావు గార్లు పాల్గొన్నారుమధిర రెస్క్యూ టీం ఆదరణ ఫౌండేషన్ 9963115303 నిస్సి

# సర్పంచ్ రావి సురేష్ రెడ్డి అభ్యర్థిగా బ్యాట్ గుర్తుకు ఓటేసి గెలిపించండి ఎమ్మెల్యే కుంభం.....

●ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా... రావి సురేష్ రెడ్డి..

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:

భువనగిరి మండలంలోని నాగిరెడ్డిపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రావి సురేష్ రెడ్డి బ్యాట్ గుర్తుపై ఓటేసి బారీ మెజార్టీతో గెలిపించాలని పచ్చిమట్ట శివరాజ్ గౌడ్ నేతృత్వంలో భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్
రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థి కి రావి సురేష్ రెడ్డి బ్యాట్ గుర్తుపై ఓటు వేసే అభివృద్ధి జరుగుతుంది కాంగ్రెస్ పార్టీ అధికారంలో మన అభ్యర్థి గెలిపిస్తే ఎమ్మెల్యే తన వంతు గ్రామానికి అత్యధిక నిధులు కేటాయించి అభివృద్ధికి తోడ్పడతానని తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఓటర్లను కోరారు. నాగిరెడ్డిపల్లిలో ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రావి సురేష్ రెడ్డి గెలిపించాలని






ప్రజలకు విజ్ఞప్తి చేశారు అదేవిధంగా నాగిరెడ్డిపల్లి చౌరస్తాలో ఎమ్మెల్యే కుంభంఅనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నాగిరెడ్డిపల్లి గ్రామంకు గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించి ఆదర్శ గ్రామ పంచాయతీగా అభివృద్ధిగా అభివృద్ధి పదంలో ముందు ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రజలకు అనేక సంక్షేమ పథకాల ద్వారా 6 గ్యారంటీలు పథకాలు ఉచిత రేషన్ సన్నబియ్యం. 200 యూనిట్లఉచిత కరెంటు 500 కు గ్యాస్ సిలిండర్, కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు అందించిందన్నారు. రైతు బీమా అందించింది ప్రతి అక్కచెల్లెళ్లకు ఆడపడుచులకు ఇందిరమ్మ చీరలు ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తుందని డ్రైనేజీలు సిసి రోడ్లు అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వ ంలో అనేక సంక్షేమ పథకాలతో అభివృద్ధి పథంలో నడుస్తుంది అన్నారు. సర్పంచ్ అభ్యర్థిని రావి సురేష్ రెడ్డి బ్యాట్ గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు ఎమ్మెల్యే గెలిచినట్టు నుండి ఎన్నో సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు అందిస్తున్నామని అన్నారు రావి రావి సురేష్ రెడ్డి బ్యాట్ గుర్తుపై ఓటు వేసి మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల వైస్ ప్రెసిడెంట్ సుక్క స్వామి , జి సత్యనారాయణ గ్రామ శాఖ అధ్యక్షుడు కరుణాకర్ బుక్క సురేందర్ రెడ్డి, కాసాని వెంకటేష్, అశోక్ సుఖ వరలక్ష్మి ఇందిర పద్మ నాయకులు వార్డు అభ్యర్థులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నన్ను హత్య చేసేందుకు కుట్ర చేసిన సిపిఎం నాయకులు

జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి //గద్దల కళ్యాణ్..



మధిర మండలం తొండల గోపవరం గ్రామపంచాయతీలో గెలిచేందుకు తనపై హత్యాయత్నం చేశారుగ్రామపంచాయతీ ఎన్నికల్లో తనను చంపితే వాళు గెలుస్తారని ఆలోచనతోనే తనపై హత్యాయత్నం చేసినట్లు గాయపడ్డ కాంగ్రెస్ నేత అద్దంకి రవి మీడియాకు వివరించారు.

# ఘనంగా ఇల్యాస్ జన్మదిన వేడుకలు

ఇలియాజ్ భాయ్ ని ఘనంగా సన్మానించిన యూత్ నాయకులు

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:



భువనగిరి పట్టణం లోని రాయగిరి సాహుదయ అనాధ ఆశ్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండీ ఇల్యాస్ గారి జన్మదిన వేడుకలు ఎండీ అఖిల్ గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా అన్న దాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో కళ్యాణ్ మహేందర్ జుబెర్ ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యాత్మక వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలి ఎస్పీ రోహిత్ రాజ్

●కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసు అధికారులతో పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసిన ఎస్పీ

జనసముద్రం న్యూస్ డిసెంబర్:10

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ బుధవారం ఎస్పీ కార్యాలయంలో కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీస్ అధికారుల తో సమావేశమయ్యారు పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సమస్యత్మక వ్యక్తులను గుర్తించి వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు ఈ



సందర్భంగా సబ్ డివిజన్లోని పోలీస్ స్టేషన్ల పరిధిలోని పంచాయతీల వారీగా ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద బందోబస్తు విధులను నిర్వర్తించే అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు ఎన్నికల నియమాలని కచ్చితంగా పాటించాలని సూచించారు ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు ఓటర్లను ప్రోలోభ పెట్టే విధంగా ప్రవర్తించే వ్యక్తులపై ఎన్నికల నియమావళి ప్రకారం కేసులు నమోదు చేయాలని సూచించారుఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ 2టౌన్ సీఐ ప్రతాప్ జూలూరుపాడు సీఐ శ్రీలక్ష్మి చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు ఎస్సైలు రమణా రెడ్డి రవి రమాదేవి జయసింహారెడ్డి శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# సర్పంచ్, వార్డు అభ్యర్థులకు అవగాహన

జనసముద్రం న్యూస్ వెంకటాపురం, డిసెంబర్ 10:



గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులకు ఎన్నికల వ్యయం, నిబంధనలపై అవగాహన కల్పించేందుకు మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు సమావేశం నిర్వహించారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. 5 వేల లోపు ఓటర్లున్న పంచాయతీలలో సర్పంచ్ అభ్యర్థులు గరిష్టంగా ?1.50 లక్షలు, వార్డు అభ్యర్థులు ?30 వేల వరకు మాత్రమే ఖర్చు చేయాలని తెలిపారు. ప్రొఫార్మా%-%1, 4 లో వ్యయ వివరాలు సమర్పించాల్సిందిగా సూచించారు. ఎన్నికల తర్వాత 45 రోజుల్లో వ్యయ నివేదిక ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎన్నికల వ్యయ పరిశీలకులు చంద్రశేఖర్, ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, జిల్లా ఆడిట్ ఆఫీసర్ మానస, మండల పంచాయతీ అధికారి జమ్మిలాల్‌తో పాటు 18 గ్రామపంచాయతీల నుంచి సర్పంచ్, వార్డు అభ్యర్థులు పాల్గొన్నారు.

# సర్పంచ్ అభ్యర్థి గా బ్యాట్ గుర్తుకు ఓట్లు వేసి గెలిపించండి

●ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారం తో
●ఆదర్శ గ్రామం గా తీర్చి దిద్దుతా
●సర్పంచ్ అభ్యర్థి నానం కృష్ణ

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:

భువనగిరి మండలంలోని, బండసోమారం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి నానం కృష్ణ బ్యాట్ గుర్తుకు ఓట్లు,వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని,ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఓటర్ల ను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు బండ సోమారం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీసుకొని పైలెట్ ప్రాజెక్టు కింద
బండ సోమారం గ్రామం అత్యధిక ఇందిరమ్మ





ఇండ్లు నిర్మాణం చేశామని అన్నారు. అదే విధంగా సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, రేషన్ కార్డులు,ఉచిత విద్యుత్ అందించామని అన్నారు. సర్పంచ్ గా నానం కృష్ణ సీరియల్ నెంబర్ 3బ్యాట్ గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని అన్నారు.మిగిలిన పనులను కూడా త్వరలో జరుగుతాయని అన్నారు.అదే విధంగా సర్పంచ్ అభ్యర్థి నానం కృష్ణ మాట్లాడుతూ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారం తో ఊర్లో అన్ని పనులు చేస్తానని ఊరిని ఆదర్శ గ్రామం గా దిద్దుతానని సర్పంచ్ అభ్యర్థి నానం కృష్ణ ఎన్నికల ప్రచారం లో ఓటర్లను కోరారు. బండ సోమారం ఇంచార్జ్ ఎండీ మజహర్, చల్లగురుగుల రఘు బాబు మాట్లాడుతు, ఎమ్మెల్యే గెలిచిన నాటి నుండి భువనగిరి నియోజకవర్గం లో ఎన్నో సంక్షేమ పథకాలు బడుగు బలహీన వర్గాలకు కుల మతా లకు అతీతంగా అందజేశారని అన్నారు.నానం కృష్ణ బ్యాట్ గుర్తు సీరియల్ నెంబర్ 3పై ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ప్రచారంలో గ్రామ పెద్దలు యువత తదితరులు పాల్గొన్నారు.

# మొదటి విడత 11వ తేదీన జరిగే 7 మండలాల్లోని గ్రామ పంచాయతీ ఎన్నికలకు పూర్తి ఏర్పాట్లు : జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

జగిత్యాల డిసెంబర్ 10 జన సముద్రం జిల్లా ప్రతినిధి



బుధవారం రోజున మేడిపల్లి, కథలాపూర్, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాల్లో ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ మరియు రిసెప్షన్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు, సిబ్బంది బాధ్యతల పంపిణీ, లాజిస్టిక్స్ ఎన్నికల మెటీరియల్ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ పరిశీలనలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్.లత,అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) బి.రాజ గౌడ్, జెడ్పీ సీఈవో గౌతంరెడ్డి, కోరుట్ల%-%మెట్పల్లి ఆర్డీవోలు జివాకర్ రెడ్డి, శ్రీనివాస్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణి,ఎంపీడీవోలు, ఎమ్మార్వోలు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆశతో కాదు ఆశయంతో మీ ముందుకు వస్తున్న ఆశీర్వదించండి

●గ్రామ అభివృద్ధి సేవ నా లక్ష్యం
●పౌనూర్ సర్పంచ్ అభ్యర్థి మంతెన స్వప్న-సతీష్

జనశముద్రం న్యూస్ . మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్,డిసెంబర్ 10

జైపూర్ మండలం పౌనూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి గా మంతెన స్వప్న-సతీష్ గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పోటీ చేస్తున్నారు.ఇంటింటికీ పర్యటిస్తూ,ప్రజల సమస్యలు తెలుసుకుంటూ,పరిష్కారాలపై స్పష్టమైన హామీలు ఇస్తున్నారు.ప్రజలకు సేవ చేసే ఒక అవకాశం కల్పించండి అంటూ స్పానర్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ఎన్నికల్లో విజయం సాధిస్తే,గ్రామ అభివృద్ధిని ప్రాధాన్యంగా తీసుకుని ప్రగతి దిశగా పురోగతిని సాధించడానికి కృషి చేస్తానని మంతెన స్వప్న-సతీష్ తెలిపారు.మంచి నీటి




సరఫరా,రహదారులు,డ్రైనేజీ,రైతుల సంక్షేమం,మహిళల ఆర్థికాభివృద్ధి,యువతకు ఉపాధి అవకాశాలు వంటి పథకాలను అమలు చేస్తానని స్పష్టం చేశారు.ప్రభుత్వ పథకాలు ప్రతి అర్హుడికి పారదర్శకంగా చేరేలా వ్యవస్థను మార్చడం నా లక్ష్యమని అన్నారు.గ్రామ ప్రజలతో నిరంతరం అందుబాటులో ఉండి,ప్రతి సమస్యకు వేగంగా స్పందించే నాయకత్వాన్ని చూపుతానని హామీ ఇస్తున్నారు..

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర డిసెంబర్ 10,



ఈరోజు మధ్యాహ్నం మధిర మార్కెట్ యార్డ్ పరిధిలో మెప్మ మరియు పి ఎ సి ఎస్ ఆధ్వర్యంలో జరుగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి సంబంధిత ఐకేపీ మరియు పిఎసిఎస్ సిబ్బందిని ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు అలాగే రైతులతోకూడా మాట్లాడి ఎటువంటి ఇబ్బంది ఉన్న మా దృష్టికి తీసుకురమ్మని చెప్పినారు.

అనంతరం ఆత్కూర్ చెక్ పోస్ట్ వర్ధ రికార్డులను పరిశీలించారు.

వీరి వెంట చొప్పకట్లపాలెం సర్పంచ్ బొగ్గుల శ్రీనివాసరెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ గోపాల్ రావు,మార్కెట్ సిబ్బంది ఉన్నారు..

# జగిత్యాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని నిజామాబాద్ యం పి అరవింద్ కు వినతిపత్రాన్ని అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**జగిత్యాల డిసెంబర్ 10 జన సముద్రం జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ కి జగిత్యాల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని వినతిపత్రాన్ని అందజేశారు జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్జాతీయ రహదారి 563 జగిత్యాల గ్రామీణ మండలంలోని అంతర్గాం గ్రామం గుండా వెళుతుంది.ఎస్ఆర్ఎస్పి కాలువ కూడా ఈ రహదారికి సమీపంలోనే ఉంది.సాధారణంగా ఈ రహదారి జిల్లా ప్రధాన కార్యాలయానికి వచ్చే మరియు వెళ్ళే వాహనాలతో చాలా రద్దీగా ఉంటుంది.ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడానికి,ఈ రద్దీగా ఉండే రహదారిపై ప్రమాదాలను నివారించడానికి,ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడానికి దిగువ నుండి అండర్‌పాస్‌తో ఫ్లైఓవర్ నిర్మించడం కోసం కృషి చేయాలని కోరారు.జగిత్యాల్ మండలం లోని అనంతారం గ్రామంలో %చీస%-63 లో ఒక లో లెవల్ వంతెన ఉంది, ఇది ప్రతి వర్షాకాలంలో మునిగిపోతుంది,అందువల్ల రోజుల తరబడి ట్రాఫిక్‌కు అంతరాయం




కలిగిస్తుంది, కాబట్టి ఎన్‌ఏచ్.63 లోని అనంతారం గ్రామంలో హై లెవల్ వంతెనను చేపట్టాలని అభ్యర్థించబడింది.ఆర్టికల్ 275 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రతిపాదనలు పంపబడ్డాయి అని కోరారు.

NH-61 లో జగిత్యాల నుండి నిర్మల్‌కు ట్రాఫిక్ చాలా ఎక్కువగా ఉంది, కానీ జగిత్యాల చల్గల్ నుండి సింగరావుపేట్, ఇటిక్యాల వద్ద ఉన్న లో లెవల్ వంతెనల కారణంగా వర్షాకాలంలో ట్రాఫిక్ ఎల్లప్పుడూ అంతరాయం కలిగిస్తుంది. అందువల్ల, పైన పేర్కొన్న (3) గ్రామాల వద్ద హై లెవల్ వంతెనల కోసం నిధులు కేటాయించాలని కోరారు.

జగన్నాథపూర్ గోదావరి నది ఒడ్డున గ్రామం 100% గిరిజన గ్రామం గ్రామ ప్రజలు తమ




ప్రతి అవసరం మరియు ఆవశ్యకత కోసం మండల ప్రధాన కార్యాలయమైన రాయికల్ చేరుకోవడానికి దాదాపు 15 కిలోమీటర్లు ప్రయాణించాల్సి ఉంటుంది.

మండల ప్రధాన కార్యాలయానికి చేరుకోవడానికి వారికి సౌకర్యాన్ని కల్పించడానికి, బోర్నపల్లి నుండి జగన్నాథపూర్ వెళ్లే రహదారిలో రూ. 16.20 కోట్ల అంచనా వ్యయంతో హైలెవల్ వంతెనను ప్రతిపాదించారు. ఈ వంతెన గ్రామస్తులకు బోర్నపల్లి ద్వారా రాయికల్ కేంద్రానికి ప్రత్యక్ష రవాణా సౌకర్యాన్ని అందిస్తుంది, ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది అని నిధులు మంజూరు చేయాలని కోరారు.

# అర్హత గల ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి,

**●మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతిని ధి సిరిపురం మధుకర్ డిసెంబర్ 10, 2025:**

2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో జరగనున్న పోలింగ్ లో అర్హత గల ప్రతి ఒక్కరూ తమ ఓటింగ్ హక్కు వినియోగించుకోవాలని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం జిల్లాలోని జన్నారం మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల, దండేపల్లి మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, హాజీపూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్యతో కలిసి లక్షెట్టిపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మొదటి విడత ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ జిల్లాలో పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా జరిగేందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఓటింగ్, కౌంటింగ్ కొరకు



అవసరమైన సామాగ్రి పంపిణీ చేయడంతో పాటు ఎన్నికల అధికారులు, సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు. మొదటి విడతలో భాగంగా ఈ నెల 11వ తేదీన జిల్లాలోని జన్నారం, దండేపల్లి, లక్షెట్టిపేట, హాజీపూర్ మండలాలలో ఏకగ్రీవం అయిన స్థానాలను మినహాయించి మిగిలిన 81 గ్రామపంచాయతీ సర్పంచ్, 514 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 2 వేల 600 మంది పోలింగ్ విధులు, 400 పోలీస్ సిబ్బంది బందోబస్తు విధులు నిర్వహిస్తున్నారని, 24 వెబ్ కాస్టింగ్ లొకేషన్ల ద్వారా 200 పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహణ ఉంటుందని, 20 మంది సూక్ష్మ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిబంధనల



ప్రకారం అభ్యర్థుల ప్రచారం ముగిసిందని, ఈ నెల 11వ తేదీన ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరుగుతుందని, మధ్యాహ్నం 2 గంటల నుండి కౌంటింగ్ జరుగుతుందని తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరూ నిర్భయంగా, నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కు వినియోగించాలని, గత ఎన్నికలలో 85.26 శాతం ఓటింగ్ నమోదు అయిందని, ఈసారి 90 శాతం నమోదు జరిగేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, మీడియా ప్రతినిధులు అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా పారదర్శకమైన ఎన్నికలు జరిగేలా అధికారులు తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మొదటి విడత పోలింగ్ ఏర్పాట్లు పూర్తి




**●ఏడు మండలాలు... 163 గ్రామపంచాయితీలు**

**●జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ హైమావతి వెల్లడి**

**జన సముద్రం న్యూస్, కోహెడ, డిసెంబర్ 10 : (కోహెడ ప్రసాదరావు)**

సిద్దిపేట జిల్లాలో గ్రామపంచాయతీ మొదటి విడత ఎన్నికల పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారు. జిల్లాలోని దౌల్తాబాద్, గజ్వేల్, జగదేవ్పూర్ ,మర్కుక్, ములుగు, రాయపోల్ ,వర్గల్ మండలాల్లోని 163 గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయి. వీటికి గాను 1432 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పోలింగ్ ఆఫీసర్లుగా 1718 మందిని అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్లుగా 1957 మందిని నియమించారు. ఆయా కేంద్రాలలో పోలింగ్ మెటీరియల్స్ డిస్ట్రిబ్యూషన్ చేయటం జరుగుతుందని కలెక్టర్ వెల్లడించారు. బుధవారం ఈ మేరకు గజ్వేల్ మండలం గజ్వేల్ పట్టణంలోని ఐఓసీలో ములుగు మండలం సంబంధించి ములుగు రైతు వేదిక రాయపోల్ మండలం సంబంధించి జి ఎల్ ఆర్ గార్డెన్ దౌల్తాబాద్ మండలం తెలంగాణ మోడల్ స్కూల్లో నిర్వహించిన డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లను కలెక్టర్ హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఉదయం 7 గంటల నుండి పోలింగ్ ప్రారంభమై మధ్యాహ్నం ఒంటిగంటకు ముగుస్తుందని తెలిపారు. ఆయా మండలాల్లోని ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. పోలింగ్ అనంతరము బ్యాలెట్ బాక్సులకు సీల్ వేసి, మధ్యాహ్నము రెండు గంటల నుండి కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించాలని సిబ్బందికి సూచించారు. కౌంటింగ్ సెంటర్లో ఏజెంట్లు పోలింగ్ సిబ్బంది ఫోన్ కి అనుమతి లేదని కౌంటింగ్ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరుగుతుందని పై అధికారుల అనుమతితోనే ఫలితాలు విడుదల చేస్తామని తెలిపారు.



పోలింగ్ సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఎదురైన కరదీపికను చదివి నివృత్తి చేసుకోవాలని సూచించారు. పోలింగ్ సిబ్బందికి అన్ని సౌకర్యాలు ఆయా గ్రామ పంచాయితీ కార్యదర్శులు సమకూరుస్తారని తెలిపారు. ఎన్నికల విధులకు గైరు హాజరు అయిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డీఈవో ను ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ నియమావళి ప్రకారం ఓటింగ్ ప్రక్రియ జరిగేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా పోలీస్ యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.కలెక్టర్ వెంట ఆర్డిఓ చంద్రకళ ఆయా మండలాల ఎంపీడీవో తాసిల్దారులు ఉన్నారు.

# ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారిదిగా ఉంటా,,

**భీమారం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి అలకాటి భాగ్యలక్ష్మి-తిరుపతి,,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ డిసెంబర్ 10:**

భీమారం గ్రామ అభివృద్ధి ఏకైక ఎజెండాగా భీమారం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ప్రజల ముందుకు వస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న సర్పంచ్ అభ్యర్థి అలకాటి భాగ్యలక్ష్మి-తిరుపతి అన్నారు, సోమవారం రోజున భీమారం వ్యాప్తంగా వివిధ వార్డులలో వార్డు నెంబర్ అభ్యర్థులతో కలసి ప్రచారం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అభిమానులు, పద్మశాలి సంఘం, యువకులు, మహిళలు, పాల్గొన్నారు




# ఆటో డ్రైవర్లకు కేటీఆర్ ప్రమాద భీమా చల్మెడ ఆరోగ్య ధీమా

**జనసముద్రంన్యూస్ డిసెంబర్ 10 రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ రిపోర్టర్ ఆర్.ఎన్.ఏస్**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఆటో డ్రైవర్లకు త్వరలో ఉచిత ఆరోగ్య ధీమా అందిస్తాంవేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావురాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఆటో డ్రైవర్ల అందరికీ చల్మెడ ఆసుపత్రి తరపున త్వరలోనే ఆరోగ్య కార్డులు అందిస్తామని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు బుధవారం జిల్లాలోని తెలంగాణ భవన్లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశంలో ఆయన కేటీఆర్ తో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా ముందుగా ఆయన ఆటో డ్రైవర్లను ఉద్దేశించి మాట్లాడుతూ పార్టీ తరపున జిల్లాలోని ఆటో డ్రైవర్లకు ప్రమాద బీమా ను కేటీఆర్ అందివ్వడం చాలా ఆనందంగా ఉందని అలాగే వారి కుటుంబానికి భరోసాను కల్పించిన వారు అవుతారని ఆయన అన్నారు అలాగే మా చల్మెడ ఆసుపత్రి తరపున త్వరలోనే జిల్లాలోని ఆటో డ్రైవర్ల అందరికీ ఆరోగ్య భీమాను స్వయంగా అందిస్తామని ఆయన తెలిపారు దీంతో ఆటో డ్రైవర్ల కుటుంబాల్లో ఆనందోత్సవాలు వెల్లువిస్తున్న.




# జగిత్యాల్ నియోజకవర్గం లో రోడ్డు విస్తరణ పనుల గురించి కేంద్రమంత్రిని కలిసిన నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి గారు

**జనసముద్రం న్యూస్ జగిత్యాల నియోజకవర్గం (డిసెంబర్10)**

నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి గారికి గతంలో జగిత్యాల నియోజకవర్గం లోని జగిత్యాల రురల్ మండల్ అనంతరం గ్రామంలోని లో లెవెల్ బ్రిడ్జ్ వర్షాకాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడడం, నిత్యం ప్రమాదాలు జరగడం మరియు జగిత్యాల్ అర్బన్ మండల్ అంబారిపేట్ రోడ్డు విస్తరణ మరియు రైల్వే అండర్ పాస్ పనుల గురించి గతంలో నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి గారికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు Dr. బోగ శ్రావణి వినతి పత్రం అందించి రోడ్డు పనుల గురించి వివరించడం జరిగింది.ఈరోజు నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ఢిల్లీలో కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి శ్రీ నితిన్ గట్కరి గారిని కలిసి వారికి వినతి పత్రం అందించగా మంత్రి సానుకూలంగా స్పందించి త్వరగా పనులు చేపడుతామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా జగిత్యాల నియోజకవర్గం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు Dr. బోగ శ్రావణి నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు శ్రీ అరవింద్ ధర్మపురి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.





# వెబ్ కాస్టింగ్ నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి ,

**మంచిర్యాల జిల్లా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్డిసెంబర్ 10, 2025:**

2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 11వ తేదీన జరగనున్న మొదటి విడత పోలింగ్ లో భాగంగా వెబ్ కాస్టింగ్ నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వెబ్ కాస్టింగ్ నిర్వహణను మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ మొదటి విడతలో జిల్లాలోని జన్నారం, దండేపల్లి, లక్షెట్టిపేట, హాజీపూర్ మండలాలలో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు జరగనున్న పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ క్రమంలో జిల్లాలో గుర్తించిన 24 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# కదం తొక్కిన ఒంటిమిట్ట మండల ప్రజలు

- అయితే కడప.. లేదంటే రాజంపేట
- ఒంటిమిట్ట లో ర్యాలీలు - ఉద్యమానికి ఊపిరి
- ఒంటిమిట్ట-కడప అనుబంధంఒక సంఘీభావ ఉద్యమం
- రాయచోటి వద్దు - కడప ముద్దు
- బస్టాండులో రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో-స్తంభించిన ట్రాఫిక్

ఒంటిమిట్ట , జనసముద్రం న్యూస్ డిసెంబర్ 10:

ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం అయిన డిసెంబర్ 10న బుధవారం ఒంటిమిట్ట మండల ప్రజలు తమ హక్కుల కోసం కదం తొక్కారు. అయితే కడప జిల్లా.. లేదంటే రాజంపేట జిల్లా నినదించారు. ఒంటిమిట్ట మండలాన్ని అన్నమయ్య జిల్లాలో చేర్చే గెజిట్ నోటిఫికేషన్ విడుదలైంది. దీనికి నిరసనగా జేఏసీ పిలుపుతో మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాలన్నీ ఒకే దిశగా కదిలాయి. వందలాదిగా గ్రామాల ప్రజలు, రైతులు, ఉద్యోగులు, విద్యార్థులు, మరియు స్థానికులు ర్యాలీల్లో పాల్గొన్నారు. గ్రామాలనుండి తండోపతండాలుగా బయలుదేరి ఒంటిమిట్ట కేంద్రంలో కలిసే విధంగా ఏర్పాట్లు చేశారు. ర్యాలీలు శాంతియుతంగా, క్రమశిక్షణతో సాగాయి. ర్యాలీ లో మా ఊరును మా నుంచే దూరం చేస్తారా ?, “మా అడుగులకు ఇంకా కడప ధూళే ఉంది’

**చరిత్ర మర్చిపోకండి మమ్మల్నీ మర్చిపోకండి,**

పటంలో గీతలు గుండెల్లో గాయాలు, కడపతో నడిచాం కడపతోనే ఉంటాం, అమ్మను వదల్లేం%ఔ%కడప ను వదల్లేం, ఒంటిమిట్ట గుండె ఏడుస్తుంది, చేయొద్దు చేయొద్దు - కడపనుదూరం చేయొద్దు,

**కలపొద్దు కలపొద్దు- రాయచోటిలో కలపొద్దు,**

మా ఊరు - మా కడప, ఒంటిమిట్ట అంటే కడప కడప అంటే ఒంటిమిట్ట అనే నినాదాలు ఉద్యమానికి ప్రతీకగా నిలిచాయి. ప్రజల ఎటువంటి అంతరాయం లేకుండా క్రమశిక్షణతో , ర్యాలీని విజయవంతం చేశారు. ప్రజలు స్వయంగా వంటవార్పు కార్యక్రమం నిర్వహించారు. వంటకాలు సిద్ధం చేసి పాల్గొనేవారికి అందించడం ద్వారా పోరాటానికి కొత్త శక్తినిచ్చారు. ఇది కేవలం భోజనం మాత్రమే కాదుబీ పోరాటానికి ప్రతీకగా, ప్రజల సంకల్పానికి సహకారంగా నిలిచింది. వంటవార్పు ద్వారా ర్యాలీ, మానవహారం, దీక్షలతో ఏర్పడిన ఉద్యమ బలాన్ని మరింత బలపరిచింది.





**రిలే నిరాహార దీక్షలు - నిశ్శబ్ద శక్తి**

జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన రిలే నిరాహార దీక్షలు ఐదో రోజుకు చేరాయి. ఐదవ రోజు పాటూరు గంగిరెడ్డి, రఘురాం రెడ్డి, గురూజీ వర్మ, మల్లేష్ యాదవ్, షేక్ అమానుల్లా, దేరంగుల రామయ్య, గుర్రంకొండ శ్రీనివాసులు, జలగం వెంకటయ్య, నంద్యాల వెంకటేశు, బాణాలహరి , సుబ్బారెడ్డి రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రతినిధులు దీక్షలో పాల్గొని తమ సంకల్పాన్ని వ్యక్తం చేశారు. నిరాహార దీక్షల ద్వారా ఉద్యమానికి నూతన జవసత్వాలు ఏర్పడ్డాయి. ఇది కేవలం ప్రదర్శన మాత్రమే కాక, ప్రజాస్వామ్యంలో ప్రజల సంకల్పాన్ని కూడా తెలియజేసే ఘట్టంగా నిలిచింది.

**జాతీయ రహదారిపై కాసేపు రాస్తారోకో-స్తంభించిన ట్రాఫిక్**

ర్యాలీ ఒంటిమిట్ట కోదండ రామాలయం నుంచి తాసిల్దార్ కార్యాలయం వరకు జాతీయ రహదారిపై వెళ్ళవలసి రావడంతో రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు కాసేపు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. సీఐ నరసింహరాజు రంగ ప్రవేశం చేసి ట్రాఫిక్ అంతరాయాన్ని తొలగించారు.

**వినతిపత్రాల సమర్పణ**

ర్యాలీ మరియు దీక్షల అనంతరం జేఏసీ ప్రతినిధులు తహసీల్దార్, ఎంపీడీవో, జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాలు సమర్పించారు. ఈ పత్రాలలో ఒంటిమిట్ట-కడప అనుబంధం, భౌగోళిక సౌలభ్యం, పరిపాలనా కారణాలు, ప్రజల అవసరాలను స్పష్టంగా వివరించారు. మద్దతు లేకుండా వచ్చిన నిర్ణయాలు కొనసాగరాని విషయాన్ని ప్రతిపాదించడం ద్వారా, ప్రభుత్వం ముందస్తుగా ప్రజా సంకల్పాన్ని పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. వినతిపత్రాల లో “ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాలు కడప జిల్లాలోనే కొనసాగాలి. ఒంటిమిట్ట సిద్ధవటం మండలాలను అన్నమయ్య జిల్లాలో కొనసాగించదలిస్తే రాజంపేట ను జిల్లా కేంద్రం చేయాలి.”

**తుది సంకల్పం - ఒంటిమిట్ట కడపలోనే కొనసాగాలి**

ఇంతవరకు జరిగిన అన్ని ర్యాలీలు, మానవహారాలు, వంటవార్పు, దీక్షలు మరియు వినతిపత్రాల సమర్పణ ఒంటిమిట్ట-కడప అనుబంధం భౌగోళిక, చారిత్రక, పరిపాలనా కారణాలవలన మారలేనిది అని స్పష్టంగా తెలియజేశాయి. ఈ ఉద్యమం ఎటువంటి నోటిఫికేషన్‌తో, జిల్లాల పునర్విభజనతో ప్రభావితం కాకుండా, ఒంటిమిట్ట-కడప బంధాన్ని రక్షించడమే ప్రధాన సంకల్పం అని నిరూపించింది. ఒంటిమిట్ట అంటే కడప కడప అంటే ఒంటిమిట్ట అన్న నినాదం ఒక్క మాటలో కాదు, ప్రతి కార్యకలాపంలో, ప్రతి నిర్వహణలో, ప్రతి ర్యాలీలో భాగమైంది.

**ఈ కార్యక్రమంలోఒంటిమిట్ట జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి , సాలాబాద్ బుజ్జి,**

కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, ఎస్వీ రమణ , గజ్జల నరసింహారెడ్డి , లాయర్ రామదాసు, బొడ్డే వెంకటరమణ, బొడ్డేలక్ష్మీనారాయణ , కుడమలూరు రమణ, మీనిగ వెంకటరమణ, సుంకేసుల భాష , ఈశ్వరయ్య, శ్రీహరి, గజ్జల శ్రీనివాసరెడ్డి , డాక్టర్ జిలాని, డాక్టర్ శివకుమార్, కోనరాజుపల్లిపల్లి భాష, వెంకటరెడ్డి , రాజారెడ్డి , వీరాంజనేయరెడ్డి , ఆలూరు వెంకటసుబ్బయ్య , లక్ష్మీనారాయణ రెడ్డి , ప్రతాపరెడ్డి , శివారెడ్డి , రామ్మూర్తి రెడ్డి, శరత్ రెడ్డి, బొడిచర్ల శ్రీనివాసులు, మౌలాలి , గ్యాస్ బాబయ్య, రాజశేఖర్ యాదవ్, శెట్టిపల్లి నరసింహులు, లక్ష్మీ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మానందపురం తండా లో ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక శిబిరం - ప్రారంభోత్సవం.

- ప్రధాన అతిథి: కె. కోటేశ్వరరావు, ఎంఈఓ
- అధ్యక్షత: డా. ఎస్. నయీం బానూ , ప్రిన్సిపాల్, ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల
- ఎన్ ఎస్ ఎస్ కార్య నిర్వాహన అధికారి : డా. ఎస్ కె. మొహమ్మద్ భాషా
- ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల సిబ్బంది: బోధన మరియు బోధనేతర సిబ్బంది
- విద్యార్థులు: 50 ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు

జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి డిసెంబర్ 10





ప్రిన్సిపాల్ గారు ఎన్ ఎస్ ఎస్ శిబిరం లక్ష్యాలను వివరించి, గ్రామాభివృద్ధికి యువత సేవా భావం ఎంతో అవసరమని చెప్పారు. గ్రామాధ్యక్షుడు కార్యక్రమాన్ని అభినందిస్తూ, ఎన్ ఎస్ ఎస్ కార్యక్రమాలకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఎన్ ఎస్ ఎస్ పిఓ 7 రోజుల కార్యక్రమ షెడ్యూల్ ను వాలంటీర్లకు వివరించి, సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ప్రోత్సహించారు. ఎంఈఓ కే కోటేశ్వరరావు మాట్లాడుతూ ఎన్ ఎస్ ఎస్ అంటే కేవలం ఒక కార్యక్రమం కాదు సమాజానికి సేవ చేసే వ్యక్తిని తయారు చేసే పాఠశాల. ఇలాంటి శిబిరాలు విద్యార్థుల్లో సేవా భావం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందిస్తాయి. గ్రామంలో శుభ్రత, ఆరోగ్య అవగాహన, పర్యావరణ పరిరక్షణ, పిల్లలతో చదువు కార్యక్రమాలు వంటి సేవా కార్యక్రమాలు గ్రామ ప్రజలకు మంచి మార్పు తీసుకొస్తాయి.మన యువత సమాజం కోసం ఇంత చక్కగా పని చేస్తుండటం ఎంతో గర్వకారణం.మీ సేవలు గ్రామ అభివృద్ధికి మాత్రమే కాకుండా, మీ వ్యక్తిత్వ వికాసానికి కూడా దోహదపడతాయి.

ఈ కార్యక్రమంలో బ్రహ్మానందపురం తండా స్కూల్ హెడ్మాస్టర్ చంద్రశేఖర్, అంగన్వాడి టీచర్ హసీనా గ్రామ వాస్తవ్యులు మల్లి నాయక్ స్కూల్ విద్యార్థులు, 50 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు

# చిట్వేలి ఎన్సిసి క్యాడెట్లు ఫ్లాగ్ డే విరాళాల సేకరణ

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ డిసెంబర్ 10 జనసముద్రం న్యూస్

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని చిట్వేల్ మండలంలో 30వ ఆంధ్ర బెటాలియన్ ఎన్సిసి కమాండింగ్ అధికారి ఆదేశాల మేరకు చిట్వేలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్సిసి ట్రూప్ కమాండర్ పసుపుల రాజశేఖర్ ఆధ్వర్యంలో బుధవారం ఫ్లాగ్ డే సందర్భంగా ఎన్సిసి క్యాడెట్లు స్వచ్ఛంద విరాళాలు సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని మొదట పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి దుర్గరాజు ఎన్సిసి క్యాడెట్లుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ రక్షణ కొరకు కవచంగా ఏర్పడి ఉన్న సైనికులకు విరాళాలు విరివిగా అందించాలని తెలియజేశారు. ట్రూఫ్ ఎన్సిసి అధికారి





పసుపుల రాజశేఖర్ మాట్లాడుతూ దేశ రక్షణలో ప్రాణాలను పణంగా పెట్టి సేవలందిస్తున్న సైనికుల సంక్షేమం ఆర్మ్డ్ ఫోర్సెస్ ఫ్లాగ్ డే ప్రాముఖ్యతను వివరిస్తూ, సైనికుల త్యాగానికి గుర్తుగా ఇస్తున్న ఈ విరాళం ఎంతో విలువైనదని, సేకరించిన విరాళాలను జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయానికి అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం పాఠశాల నుండి మొదలై కొత్త బస్టాండ్, పాత బస్టాండు మీదుగా వైయస్సార్ సర్కిల్ వరకు ర్యాలీతోపాటు విరాళాలను ప్రజల నుండి, వివిధ కార్యాలయలలోని అధికారుల నుండి సేకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుర్గరాజు, మండల అభివృద్ధి అధికారి, మండల విద్యాశాఖ అధికారులు, రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, వైద్య సిబ్బంది, వెలుగు సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఎన్సిసి విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ చేసిన హ్యూమన్ రైట్స్ ప్రతినిధులు ..

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, 10 డిసెంబర్, జనసముద్రం న్యూస్



బి అండ్ జి హ్యూమన్ రైట్స్ , యాంటీ కరప్షన్ అసోసియేషన్ చైర్మన్ ఫౌండర్ బయ్యపునేని వెంకటేశ్వర్లు, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ పోతిలి పవన్ కుమార్,బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ రావులపల్లి తిరుపతయ్యల ఆదేశాల మేరకు, బుధవారం మల్కాజిగిరి నియోజకవర్గం లోగల మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర చైర్మన్ కొక్కుల రమేష్ , రాష్ట్ర కార్యదర్శి చేపూరి శ్రీనివాస్,చీఫ్ సెక్రటరీ హరిబాబు,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా చైర్మన్ ఉదారి సత్యనారాయణ యాదవ్, వైస్ చార్మన్ శ్రీకాంత్ గౌడ్, సెక్రటరీ ఈ.సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించండి అభివృద్ధి కి సహకరించండి

జన సముద్రం తాడ్వాయి ప్రతీనిది దుబాసి సుధాకర్ Dec 10



**సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చెర్ప రవీందర్**

రాష్ట్రము లో అధికారం లో ఉన్న కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లను గెలిపించండి అభివృద్ధి కి సహకరించగలరు అని సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చెర్ప రవీందర్ అన్నారు ములుగు జిల్లా లో మొదటి విడుతా లో జరిగే అన్ని గ్రామపంచాయతీ లలో అధికార కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు గెలిస్తే అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అమలు బాగుంటాయి అని అన్నారు

## ఎండిపోతున్న చెట్లకు నీరు అందించాలని చెప్పగానే వెంటనే స్పందించిన ఎంపిడివో వాటర్ ట్యాంక్ ద్వారా రోడ్డుకి ఇరువైపుల చెట్లకు నీరందించారు

**స.హ. చట్టం కార్యకర్త సోషల్ వర్కర్ బొబ్బిలి సత్యనారాయణ**

జన సముద్రం న్యూస్ : డిసెంబర్ 10 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)




పెద్దపల్లి మండలంలోని రాఘవపూర్ గ్రామ శివారులో రాఘవపూర్ నుంచి దేవునిపల్లి కి వెళ్లే రోడ్డు మార్గంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లకు నీరు లేక ఎండిపోవటాన్ని ప్రత్యక్షంగా తన బైక్ ఆపి గమనించిన స.హ. చట్టం కార్యకర్త , సోషల్ వర్కర్ బొబ్బిలి సత్యనారాయణ పెద్దపల్లి ఎంపిడివో కు ఎపిఓ కు విషయం తెలియజేయగానే వెంటనే స్పందించిన అధికారులు వాటర్ ట్యాంకుతో బుధవారం రోజు ఉదయం నీరు అందించారు. ఈ సందర్భంగా బొబ్బిలి సత్యనారాయణ మాట్లాడుతూ చెప్పగానే సమస్యపై స్పందించిన ఎంపిడివో శ్రీనివాస్ ఎపివో రమేష్ బాబుకి ధన్యవాదాలు తెలిపారు.

## అభివృద్ధి పథంలో ఆరికిరేవులు-ఎమ్మెల్యే నల్లమిల్లి నేతృత్వంలో ముందడుగు

జనసముద్రంన్యూస్:బిక్కవోలు,కర్రిదుర్గారెడ్డి, డిసెంబర్:10 తూర్పుగోదావరి జిల్లా



అనపర్తి నియోజకవర్గంలో అభివృద్ధి పరంగా ముందు వరుసలో నిలవాలని లక్ష్యంగా, ఆరికిరేవుల గ్రామం కోసం శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చేపట్టిన కార్యక్రమాలు ప్రజల్లో విశేష హర్షాన్ని కలిగిస్తున్నాయి.గడచిన 18 నెలల కాలంలోనే ఆరికిరేవుల గ్రామ అభివృద్ధికి రూ. 2.50 కోట్లకు పైగా నిధులు అందేలా చర్యలు తీసుకున్న ఎమ్మెల్యే ఈ నిధులతో గ్రామ రూపురేఖలు మారుతున్నాయి.4 సిసీ రోడ్ల నిర్మాణం పూర్తి,ఆరికిరేవుల నుండి కొంకుదురువెళ్ళ తారురోడ్డు నిర్మాణం పూర్తి,గ్రామానికి వాటర్ ట్యాంకుల నిర్మాణానికి రూ. 43 లక్షలు,మార్కెట్ షెడ్లు, వాటర్ బోర్లు కోసం రూ. 7 లక్షల నిధులు మంజూరు.ఈ పనులు త్వరలోనే పూర్తి స్థాయిలో ప్రారంభం కానున్నట్టు అధికారులు తెలిపారు.

అదే కాకుండా, రానున్న రోజుల్లో ఆరికిరేవుల గ్రామాన్ని మరింత అభివృద్ధిచేసేందుకు అదనపు నిధులు తీసుకురావడానికి ఎమ్మెల్యే నల్లమిల్లి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.గ్రామాన్ని అభివృద్ధిపరంగా అగ్రస్థానంలో నిలబెట్టేందుకు ఎమ్మెల్యే నల్లమిల్లి అందిస్తున్న సహకారం పట్ల గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## కిడ్నీ మార్పిడికి రూ. 8 లక్షలు సీఎంఆర్ఎఫ్ సాయం



**జనసముద్రం న్యూస్,డిసెంబర్ 10**
**ఏలూరు జిల్లా ,ద్వారకాతిరుమల.**

నల్లజర్ల మండలం దూబచర్ల గ్రామం సీనియర్ బీసీ నాయకులు ఈడే శ్రీను కిడ్నీ మార్పిడి వైద్యం ఖర్చుల నిమిత్తం గోపాలపురం ఎమ్మెల్యే దగ్గరుండి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆఫీస్ లో మాట్లాడి ప్రభుత్వం నుంచి 8 లక్షల ఎల్ ఓ సి ని సీఎంఓ ఆఫీస్ ద్వారా ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు 24 గంటలలోపు తీసుకొని వచ్చి శ్రీను వారి ఇంటికి వెళ్ళి బుధవారం అందజేశారు.

ఈఆర్థికసాయం వల్ల ఆయనకు వైద్యం కొనసాగనుంది. దూబచర్ల కూటమి నాయకులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## కోటిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన శ్రీకాంత్ రెడ్డి




**రామాపురం జనసముద్రం న్యూస్ డిసెంబర్ 10**

రామాపురంమండలం బండపల్లె గ్రామం వెంకటరెడ్డి గారిపల్లెకు చెందిన వైఎస్ఆర్ సిపి నాయకుడు కోటిరెడ్డి మాతృమూర్తి రామసుబ్బమ్మ ఇటీవల మృతిచెందారు.

బుధవారం వారి నివాసానికి వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి వెళ్లి కోటిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. రామసుబ్బమ్మ మృతిపట్ల సంతాపం తెలిపారు. వైస్ ఎంపిపి రవి శంకర్ రెడ్డి, నాయకులు రాజశేఖర్ రెడ్డి, రామ సుబ్బారెడ్డి ,రామ్ బసిరెడ్డి, నారాయణ రెడ్డి, వెంకట నాథ రెడ్డి, శ్రీను, మహబూబ్ బాష తదితరులు పాల్గొన్నారు.

## జాయింట్ ఎల్పిఎం కొరకు డిసెంబర్ 31 లోగా దరఖాస్తులు సమర్పించాలి.

**- దరఖాస్తు రుసుము 50 రూపాయలు మాత్రమే జనవరి నుండి 550.**
**- జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్**



**రాయచోటి, జనసముద్రం న్యూస్ డిసెంబర్ 10:**

జిల్లాలో సొంత భూమి కలిగిన భూ యజమానులందరూ జాయింట్ ఎల్ పి ఎం విభజన ( ల్యాండ్ పార్సెలింగ్ మ్యాపింగ్ ) కొరకు దరఖాస్తులను ఈ నెల 31 లోపు తప్పనిసరిగా సంబంధిత సచివాలయాలు లేదా మీసేవ కేంద్రాలలో సమర్పించవలసిందిగా జిల్లా సంయుక్త కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ... ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న ప్రత్యేక అవకాశం వల్ల డిసెంబర్ 31 వరకు దరఖాస్తు రుసుం కేవలం రూ.50 మాత్రమే ఉంటుందని దీనిని ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు. డిసెంబర్ 31 తర్వాత ఈ రుసుం రూ.550 కి పెరుగుతుందన్నారు. అందువల్ల ఈ సదవకాశాన్ని వినియోగించుకుని, జాయింట్ ఎల్పిఎం విభజన చేయించుకోని భూ యజమానులు వెంటనే తమ సచివాలయాలు / మీ-సేవ కేంద్రాలలో దరఖాస్తులు సమర్పించాలని కోరారు.

భూ రికార్డులు సక్రమంగా ఉండడం భవిష్యత్తులో భూ సంబంధిత అన్ని సేవలు పొందటానికి అత్యంత అవసరమని అందువల్ల భూయజమానులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వెంటనే దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ సూచించారు.

## గుడివాడ పట్టణంలో హోటల్ లాడ్జ్ యాజమాన్యంతో మీటింగు నిర్వహించిన టూ టౌన్ సీఐ



**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. డిసెంబర్.10.**

గుడివాడ II టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న హెూటల్స్, లాడ్జిల యజమానులు మరియు మేనేజర్లతో ఈ రోజు సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా వారు తప్పనిసరిగా పాటించవలసిన నియమాలు, నిబంధనలు మరియు భద్రతా చర్యలను గుడివాడ IIటౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ . జే ఆర్ కే హనీష్, సబ్ ఇన్స్పెక్టర్ పి. లోవరాజు లు వివరించారు. సమావేశంలో ప్రతి లాడ్జ్‌కి నోటీసులు కూడా అందజేయబడగా,అక్రమకార్యకలాపాలకు పాల్పడకుండా స్పష్టంగా హెచ్చరికలు ఇచ్చారు.

లాడ్జిల్లో వసతులు పొందుతున్న వ్యక్తుల వివరాలు సరిగా నమోదు చేసి, అనుమానాస్పద వ్యక్తులపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

పౌరుల భద్రత, శాంతి భద్రత పరిరక్షణ దృష్ట్యా పోలీసు విభాగం ఈ సమావేశం ఏర్పాటు చేయబడినదని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్స్పెక్టర్ జె ఆర్ కె హనీష్ తెలిపారు.

## అర్హులందరికీ గృహాల కోసం 2సెంట్ల స్థలం కేటాయించాలి




**లక్కీరెడ్డి పల్లి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 10**

అర్హులన పేదలందకి 2 సెంట్ల స్థలం కేటాయించాలని తెలుగు యువత అధ్యాక్షడు పక్కీరయ్య తాసిల్దారికి వినతి పత్రం సమర్పించాడు గత ప్రభుత్వంలో ఫ్రీ అవుట్ సైట్ స్మశానాల్లో నీటి కుంటల్లో చాలా మటుకు లబ్ధిదారులకు ఫ్రీ ఇల్లు ఇచ్చిన మనీ గత గవర్నమెంట్ ఇచ్చిన ఇంటి పట్టాల్లో నివాసయోగ్యంగా లేనటువంటి స్థలాలు ఇవ్వడం లబ్ధిదారులకు ప్రజలకు ఎటువంటి ఉపయోగము లేదు. కానీ ఈ తెలుగుదేశం ప్రభుత్వంలో ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు సారధ్యంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు న్యాయం చేసే కార్యక్రమంలో ఉందని 1.50 స్థలాలు రద్దుచేసి నివాసయోగ్యంగా ఉన్నటువంటి 2.00 సెంట్స్ స్థలాల్లో ప్లేస్ ఇవ్వమని తహసీల్దార్ కి లబ్ధిదారుల ద్వారా వినతి పత్రాన్ని అందజేస్తూ రాయచోటి నియోజకవర్గం ఎమ్మెల్యే మరియు మంత్రి అయినటువంటి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అనునిత్యం నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడుతున్నారని ఎప్పుడు ప్రజలకు న్యాయం చేసే దాంట్లో ప్రజల సమస్యలను వాటి పరిష్కరిస్తూ దూసుకెళ్తున్నారని తెలుగు యువత మండల అధ్యక్షుడు కొలిమి పక్కీరయ్య పేర్కొన్నాడు

## మద్దిరేవుల లో సైబర్ నేరాల పై అవగాహన కార్యక్రమం

**- చట్టాలు మరియు నేరాలపై ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండా**
**- లక్కిరెడ్డిపల్లి సి ఐ కొండారెడ్డి**



**లక్కిరెడ్డిపల్లీ :డిసెంబర్ 10**

సమాజంలో జరిగే నేరాలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని లక్కిరెడ్డిపల్లి సిఐ కొండారెడ్డి అన్నారు.

బుదవారంమద్దిరేవులగ్రామంఈడిగపల్లిసచివాలయం లో లో జరిగిన సమావేశంలో లక్కిరెడ్డిపల్లె సర్కిల్ ఇన్స్పెక్టర్ కొండారెడ్డి సబ్ ఇన్స్పెక్టర్ రవీంద్ర బాబు నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈకార్యక్రమంలోసర్కిల్ ఇన్స్పెక్టర్ టి. వి.కొండారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో సైబర్ నేరగాళ్ల గురించి ఎవరైనా మీకు ఓటిపి వచ్చింది నెంబర్ చెప్పండి బ్యాంకు నెంబర్ చెప్పండి అని అడిగిన ఎడల పోలీసు వారికి తక్షణమే ఫిర్యాదు చేయవలెను అంతే కాకుండా. జూదం, కోడి పందెం ఎక్కడైనా ఆడినచో మాకు సమాచారం ఇవ్వాలని కోరారు.

బాల్య వివాహాలు నేరమని గ్రామంలో ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతుంటే ఐసిడిఎస్ సిబ్బంది గ్రామస్తులు మాకు సమాచారం చేరవేయాలన్నారు. ఎస్ ఐ రవీంద్ర బాబు మాట్లాడుతూ ప్రమాదాల గురించి గ్రామాలలో బెల్ట్ సాపు పెట్టిన. గుట్కా మత్తు పదార్థాలు అమ్మిన అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోబదునని ఆయన చెప్పడం జరిగింది .

అంతేకాకుండా ప్రజలు పండుగలకు వచ్చినప్పుడు బంగారం ధర ఎక్కువగా ఉన్నది కావున భద్రంగా భద్రపరచుకొని వీధుల్లో జాగ్రత్తగా ఉండాలని అన్నారు. కొత్తవారు ఎవరైనా కనిపించిన వెంటనే పోలీసువారికి సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ మాట్లాడుతూ గ్రామాలలో రైతుల వ్యవసాయ బోర్ల వద్ద కేబుల్ వైరు మోటర్లు రాత్రివేళల్లో చోరులు తీసుకెళు తున్నారనివీరిపైపోలీసుల నిఘాఉంచాలనీ కోరారు.

సమావేశంలో నాయకులు బాబుల్ రెడ్డి, ఆంజనేయులు, అడ్వకేట్ తుమ్మల వంశీకృష్ణ , పి సి నందిని సచివాలయ సిబ్బంది, గ్రీన్ అంబాసిడర్లు గ్రామస్థులు పాల్గొన్నారు.

## అందరికీ సమానత్వం - గౌరవం - న్యాయం అందాలి

### అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాలలో అవగాహన కార్యక్రమం

**జనసముద్రం న్యూస్,డిసెంబర్11**
**జ్ఞానపురం, విశాఖపట్నం,**

అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని 10 డిసెంబర్ 2025న సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాల (ఏ), విశాఖపట్నం ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ఆధ్వర్యంలో, కార్యక్రమ అధికారి డా. కె. మణిక్య కుమారి మార్గదర్శకత్వంలో మూలభూత మానవ హక్కులు అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజకీయ శాస్త్ర విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీ రామారావు జడా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన ఆయన, 10 డిసెంబర్ 1948న ఐక్యరాజ్యసమితి లిసార్వత్రిక మానవ హక్కుల హక్కుల ప్రకటనను స్వీకరించిందనీ, గత 77 ఏళ్లుగా ప్రపంచవ్యాప్తంగా మానవహక్కుల రక్షణకు ఈ పత్రం కీలక భూమిక వహిస్తున్నదని తెలిపారు. జీవన హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛ, వాక్స్వాతంత్ర్యం, విద్య హక్కు, వివక్ష/హింస నుండి రక్షణ వంటి మూలభూత హక్కులు ప్రతి మనిషికి సహజసిద్ధమని, ఇవి యు హెచ్ ఆర్ డి తో పాటు భారత రాజ్యాంగంలో కూడా స్పష్టంగా పొందుపరచబడ్డాయని వివరించారు.

ఇంగ్లీషు విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీమతి ప్రమీల రాణి, హక్కులను వినియోగించుకోవడం ఎంత ముఖ్యమో అదే విధంగా మౌలిక కర్తవ్యాలు కూడా ప్రతిపౌరుడునిబద్ధతతోఆచరించాల్సినవనిసూచించారు. రాజ్యాంగాన్ని గౌరవించడం, పర్యావరణ పరిరక్షణ, భారత సంస్కృతిని కాపాడటం, బాలల విద్యనునిర్ధారించడం వంటి బాధ్యతలను విద్యార్థులు ఆచరించాలని ఆమె పేర్కొన్నారు.

కార్యక్రమ అధికారి డా. మణిక్య కుమారి, మానవ హక్కుల ఉల్లంఘనల వల్ల సమాజంలో వివక్ష, అణచివేత, ఘర్షణలు పెరుగుతాయని విద్యార్థులకు వివరించారు.

కులం, వర్గం, జాతి, మతం, ప్రాంతంఆధారంగా జరుగుతున్న యుద్ధాలు, అల్లర్లు సమాజాన్ని చీల్చివేస్తూ మహిళలు, పిల్లలు అత్యధికంగా నష్టపోవాల్సి వస్తున్నదని ఆమె అన్నారు. కార్యక్రమం అనంతరంవిద్యార్థులు " మీ హక్కులు తెలుసుకోండి" పేరుతో ర్యాలీ నిర్వహించారు. మౌలిక హక్కులు, కర్తవ్యాలను చూపించే ప్లకార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించారు. కాలేజీ ప్రిన్సిపాల్ డా. సిస్. శిజి ఈ మానవహక్కులఅవగాహనకార్యక్రమాన్నివిజయవంతంగా నిర్వహించిన అధ్యాపకులు, విద్యార్థినులను




అభినందించారు.

ఈ కార్యక్రమంలో జూలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. రామ్ కుమార్, శ్రీమతి మాధురి, డా. నాగరాజు, అలాగే నాన్-టిచింగ్‌సిబ్బంది రాజేష్, ఆనంద్, శేఖర్ పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన 77వ అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం



**జనసముద్రంన్యూస్, మాచర్ల, డిసెంబర్ 10**

1948 డిసెంబర్ 10 న ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం జరుపుకుంటారని ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ మానవ హక్కుల సార్వత్రిక ప్రకటనను ఆమోదించిన రోజును గుర్తు చేసుకుంటూ,

మానవులందరికీ ఉండే స్వేచ్ఛ సమానత్వం, గౌరవాలను గుర్తుచేస్తూ మానవ హక్కుల ఉల్లంఘన పై అవగాహన పెంచటానికి, వాటి పరిరక్షణకు కృషి చేయటానికి ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారని,

ప్రతి మనిషి తమ హక్కులను తెలుసుకొని స్వేచ్ఛగా జీవించాలని, భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను గురించి దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మరియు పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కుక్కమూడి ప్రసాద్ వివరించాడు.

77వ అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా బుధవారం పల్నాడు జిల్లా మాచర్ల పట్టణం లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పార్కు నందు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కుక్కమూడి ప్రసాద్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.

దళిత బహుజన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి మాట్లాడుతూ..

స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం ఓటు హక్కు భారతరాజ్యాంగంమనకు కల్పించినప్పటికీ ప్రతిరోజు హక్కులకు ఏదో ఒకచోట భంగం కలుగుతుందని, హక్కులకు భంగం కలిగితే మానవ హక్కుల కమిషన్కు ఫిర్యాదు చేయాలని తెలియజేశారు. శ్రీ వీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు గురజాల అప్పారావు మాట్లాడుతూ

అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం జరుపుకోవడం గర్వంగా ఉందని, ప్రజలు వివిధ పనులు మీద ఆఫీసుకు వచ్చే ప్రతి పౌరుడు ని అధికారులు గౌరవించాలని, వారి హక్కులకు భంగం కలిగించవద్దనివారిపనులనుసకాలంలోపరిష్కరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జమ్మలమడక తెలుగుదేశం పార్టీ మాజీ ఎంపీటీసీ పరిమళ రాజారావు, దళిత నాయకులు కుక్కమూడి నెహెమ్యా, పేరుపోగు అచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు



## మౌర్యా రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీ దేవరాయ నల్లగంగమ్మ తల్లి దేవస్థానం నూతన చైర్మన్ సుబ్బరాజు యాదవ్



రాయచోటి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 10

బుధవారం రోజు మధ్యాహ్నం పట్టణంలోనే మంత్రి క్యాంప్ కార్యాలయం నందు సంబేపల్లి మండలం నందు వెలిసిన శ్రీ దేవరాయ నల్లగంగమ్మ తల్లి చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన కునాసి సుబ్బరాజు యాదవ్ టిడిపి యువ నాయకులు మిన్నం రెడ్డి.మౌర్య రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి దుశాలవా పుష్పగుచ్ఛం ఇచ్చి సన్మానించారు..

ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు శివప్రసాద్ రెడ్డి మరియు మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆశ వర్కర్ రాజేశ్వరి మృతి
## మరణించిన ఆశ వర్కర్ కుటుంబానికి ఉద్యోగం కల్పించండి



ఓబులవారిపల్లి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 10

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గ ఓబులవారిపల్లి మండలం పెద్దఓరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె గ్రామ వాస్తవ్యులు నివాసులు మడగలం. సుబ్బరాయుడు గారి శ్రీమతి ధర్మపత్ని పాపిరెడ్డి పల్లె గ్రామ సుదీర్ఘకాలం ఆశా వర్కర్ గా పనిచేస్తున్న మడగలం .రాజేశ్వరి అనారోగ్యంతో మరణించారు

వారి కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని ఆ కుటుంబంలోని మహిళ కు ఒకరికి ఆశ వర్కర్ ఉద్యోగంకల్పించిఆకుటుంబాన్నిప్రభుత్వం ఆదుకోవాలని గ్రామంలోని పెద్దలు ప్రభుత్వ అధికారులను కోరుతూ తెలిపారు.

## దొంగల ముఠా అరెస్ట్..రూ.35 లక్షలు సొత్తు స్వాధీనం






జనసముద్రం న్యూస్ డిసెంబర్ 10
ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల.

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో దొంగతనాల కేసులు చేధించాలని జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ , అధికారులను ఆదేశించారు.

అడిషనల్ ఎస్పీ , డి.ఎస్.పిలు ఆదేశాల మేరకు దర్యాప్తు ప్రారంభించారు.

డి.ఎస్.పి శ్రావణ్ కుమార్ పర్యవేక్షణలో సిఐ , ఎస్సై సిబ్బందితో కలిసి సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి భారీ నేరాలకు పాల్పడుతున్న నలుగురు సభ్యుల ముఠాను ద్వారకాతిరుమల పోలీసులు అరెస్టు చేశారు.

బుధవారం ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ .ప్రతాప్ శివ కిషోర్విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు.

చోరీ సొమ్మును కొనుగోలు చేసిన ఇద్దరు రిసీవర్లను అరెస్టు చేశారు.నిందితుల నుంచి రూ. 35 లక్షలు విలువైన 184 గ్రాముల బంగారు ఆభరణాలు, 3 బైకులు, రూ.2 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు.

ఈ కేసును సమర్థవంతంగా ఛేదించిన భీమడోలు సిఐ యూ.జె విల్సన్, ద్వారకాతిరుమల ఎస్సై టి.సుధీర్ బాబు,కానిస్టేబుల్సిబ్బందినిజిల్లాఎస్పీ అభినందించారు.

## విజేతలకు బహుమతులు అందజేసిన జనసేన పార్టీ అధ్యక్షులు,వకీల్ సాబ్ బాబూరావు





జనసముద్రంన్యూస్, మాచర్ల పట్టణం, డిసెంబర్ 10

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణం లోని పివిఆర్ న్యూస్ యూట్యూబ్ ఛానల్ ఆఫీసులో మహిళల కోసం "స్టార్ మహిళ" అనే గేమ్స్ పోటీలను మాచర్ల పట్టణ జనసేన పార్టీ అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది (వకీల్ సాబ్) బాబూరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయటం జరిగింది.

ఈ ఆటల పోటీల కార్యక్రమంలో మాచర్ల పట్టణంలోని 18వ వార్డు కి చెందిన మహిళలు పాల్గొన్నారు.

ఈ పోటీల్లో గెలుపొందిన, పాల్గొన్న మహిళలు అందరికీ పట్టణ జనసేన పార్టీ అధ్యక్షులు, న్యాయవాది బత్తుల బాబూరావుతనసొంతఖర్చుతోబహుమతులుఅందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు ఇంట్లోని పనులతో సతమతమవుతున్న మహిళల్లో నూతన ఉత్సాహం నింపేందు కోసం పివిఆర్ న్యూస్ యూట్యూబ్ ఛానల్ వారు ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయటం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. పివిఆర్ కి ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో మహిళల కోసం ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు నిర్వహించాలని బాబూరావు కోరారు.

ఈ కార్యక్రమంలో 18వ వార్డు మహిళలు, పివిఆర్ న్యూస్ యూట్యూబ్ ఛానల్ యాజమాన్యం పాల్గొన్నారు.

## శివాలయానికి రూ.21,116/- విరాళం



జనసముద్రంన్యూస్, /కోరుట్ల నియోజకవర్గ ప్రతినిధి

రూ.3 కోట్ల వ్యయంతో అయ్యప్ప ఆలయ ఆవరణలో నిర్మించనున్న ద్వాదశ జ్యోతిర్లింగ సహిత శ్రీ శివాలయానికి స్థానిక వాస్తవ్యులు, లాగిన్ ఫ్యాషన్ అధినేత చౌల అనీల్-చైతన్య దంపతులు తమ కన్నె స్వామి దీక్షా పడిపూజ సందర్భంగా రూ. 21,116/లు విరాళం సమర్పించారు.

## సచివాలయం కు రెగ్యులర్ ఉద్యోగులను నియమించండి
## ఇన్చార్జులుగా కొనసాగుతున్న ఉద్యోగులకు తిప్పలు







ఓబులవారిపల్లి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 10

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం ఎల్లాయపల్లి గ్రామపంచాయతీ సచివాలయం మరియు రాళ్లచెరువు పల్లె గ్రామపంచాయతీ సచివాలయం రెండు సచివాలయాలకు ఒకే సచివాలయం అయినందున రెండు పంచాయితీల ప్రజలకు అనుకూలంగా సచివాలయ ఉద్యోగులు అందుబాటులో ఉండాలని ఇన్చార్జి ఉద్యోగులతో కాకుండా పర్మినెంట్ ఉద్యోగులను నియమించాలని రెండుసచివాలయాలకుకలిపిరెండుగ్రామపంచాయతీలకు కలిపి పర్మినెంట్ పంచాయితీ సెక్రటరీ/కార్యదర్శి, మహిళ పోలీసుని, అగ్రికల్చర్ అసిస్టెంట్ ని, ఆర్టికల్చర్ అసిస్టెంట్ ని, ఎనర్జీ అసిస్టెంట్ ని మొదలైన సచివాలయ సిబ్బందిని పర్మినెంట్ వారిని నియమించాలని వేరొక సచివాలయం నుండి ఇన్చార్జిలుగాకొనసాగుతున్నసచివాలయ ఉద్యోగులకు ఇన్చార్జులుగా కొనసాగడం వల్ల అటు సచివాలయ ఉద్యోగులు ఇబ్బందులకు గురవుతున్నారు వారి వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఎన్నో రకాల పనులతో సచివాలయం చేరుకున్న ప్రజలు ఉన్న ఒక్క ఇంజనీరింగ్ అసిస్టెంట్ సుబ్బరాయుడు ఫీల్డ్ లో ఉన్నందున ఆఫీస్ తాళం వేయకుండా డోర్లు వేసి ఉన్నట్లు ప్రజలు వాపోతున్నారు.

సంబంధిత అధికారులు మండల అధికారులు జిల్లా అధికారులు సమగ్ర విచారణ జరిపి శాశ్విత రెండు గ్రామపంచాయతీల సచివాలయమునకు పర్మినెంట్ పంచాయతీ కార్యదర్శి నియమించాలని సచివాలయ అన్నిరకాలఉద్యోగులను నియమించాలని సచివాలయ చేరుకుంటున్న ప్రజలు ఇబ్బందులకు గురై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## గ్రామాల్లో రోడ్ల అభివృద్ధికి రూ.11 కోట్ల పంచాయతీ నిధులు మంజూరు: ఎమ్మెల్యే రాము.



జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. డిసెంబర్.10.

గుడ్లవల్లేరు మండలంలో రూ.1.50 కోట్ల నిధులతో.. రోడ్ల అభివృద్ధి పనులు ప్రారంభించిన...ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, కాగిత కృష్ణ ప్రసాద్లి

గ్రామాల్లో రోడ్ల అభివృద్ధికి రూ.11 కోట్ల పంచాయతీ నిధులు మంజూరు: ఎమ్మెల్యే రాము

గుడివాడ అభివృద్ధికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అందిస్తున్న సహకారాన్ని ఎన్నటికీ మరువను:ఎమ్మెల్యే రాము

ప్రజలందరి తరపున పవన్ కళ్యాణ్ కు ధన్యవాదాలు చెబుతున్నా: ఎమ్మెల్యే రాము

అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది: ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్

మానియోజకవర్గంలోరోడ్లసమస్యపరిష్కరించిన... ఎమ్మెల్యే రాముకు ధన్యవాదాలు: కృష్ణ ప్రసాద్

గత ప్రభుత్వ విధ్వంస పాలనలో నిర్లక్ష్యానికి గురైన గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు గుడివాడ, పెదన ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, కాగిత కృష్ణ ప్రసాద్ ధన్యవాదాలు తెలిపారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలోనీ కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతుందన్నారు.

గుడ్లవల్లేరు మండలంలో రూ.1.50 కోట్ల ఎన్ఆర్జిఎస్ నిధులతో చేపట్టిన రోడ్ల అభివృద్ధి పనులను గుడివాడ, పెదన ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, కాగిత కృష్ణ ప్రసాద్ ప్రారంభించారు.

ముందుగా మండలంలోని వేమవరం గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మాణం పూర్తి చేసుకున్న రోడ్డును ఎమ్మెల్యేలు ప్రారంభించారు.

అనంతరం గుడ్లవల్లేరు గూడూరు మండలాలను కలుపుతూ రూ.1.31 కోట్లతో నిర్మించే వేమవరం - నాగారం బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యేలు రాము, కృష్ణ ప్రసాద్ భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు.

ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న రోడ్ల సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యేలకు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన సభలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ....

నియోజకవర్గంలోని గ్రామాల్లో రహదారుల అభివృద్ధికి11కోట్లపంచాయతీనిధులు మంజూరైనట్లు వెల్లడించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తాము పంపిన ప్రతిపాదనలను ఆమోదిస్తూ, గ్రామాల అభివృద్ధికి సహకరిస్తున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ప్రజలందరి తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నారని ఎమ్మెల్యే రాము అన్నారు.

సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో నియోజకవర్గంలో దశాబ్దాలుగా పరిష్కృతంగా ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నట్లు ఎమ్మెల్యే రాము చెప్పారు. ప్రజల మంచి కోసం కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పాలనలో మనందరం కలిసి నడుద్దామని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. గుడివాడ అభివృద్ధికి నాకు తోడుగా నిలుస్తున్న పొరుగు నియోజకవర్గాల శాసనసభ్యులు నాకు ఆత్మీయ మిత్రులైన వసంత కృష్ణ ప్రసాద్, కుమార్ రాజాలకు ఎమ్మెల్యే రాము కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ...

రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. గత వైసిపి పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి మచ్చుకైనా ఎక్కడా కనబడలేదని ఎద్దేవా చేశారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూనే,పెద్దఎత్తునఅభివృద్ధికార్యక్రమాలునిర్వహిస్తుందన్నారు.వైసిపి పాలనలో గ్రామాలు అంతులేని నిర్లక్ష్యానికి గురైతే, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో గ్రామాలు ప్రగతి పథంలోకి వెలుతు, రోడ్ల యొక్క రూపురేఖలు మారుతున్నాయన్నారు.

మా నియోజకవర్గంలో ప్రజలు పడుతున్న రోడ్డు సమస్యను పరిష్కరించిన మిత్రుడు ఎమ్మెల్యే రాముకు ధన్యవాదాలు చెబుతున్నానని సభా వేదికగా ఎమ్మెల్యే కుమార్ రాజా అన్నారు.

అభివృద్ధి కార్యక్రమాల్లో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్,మండల టిడిపి అధ్యక్షుడు కొసరాజు బాపయ్య చౌదరి, మార్కెట్ యార్డ్ చైర్మన్ పొట్లూరు రవి,గూడూరు మండలం డి. సి .చైర్మన్ పోతాన స్వామి,కూటమి నాయకులు చేకూరు జగన్మోహన్ రావు, అడుసుమిల్లి చిట్టిబాబు, మల్లిపెద్ది సుబ్రహ్మణ్యం, కొడాలి రామరాజు, బెల్లంకొండ ఏడుకొండలు,కొండలమ్మ గుడి చైర్మన్ ఈడే మోహన్, కాగిత నరేంద్ర,నాగేశ్వరరావు, అట్లూరి శ్రీరామచంద్ర ప్రసాద్, కుప్పినేని శేషవాని,దివ్య చౌదరి, అడపా బాబీ,రంగబాబు, పెన్నేరు రమేష్, బాలాజీ, శివ రాజేష్, అట్లూరి స్వరూప్, గ్రామ నాయకులు సర్పంచ్ మన్యం పద్మావతి, పార్టీ అధ్యక్షులు అంకాలరావు, కొండబాబు, మాధవ, అమీన్, గౌరీ, నరసింహారావు, నాగార్జున, కాగిత శ్రీను,ఆర్అండ్బిడి.ఈ.రవి, ఏ.ఈ నాగేశ్వరరావు. పలువురు కూటమి శ్రేణులు, ప్రజలు పాల్గొన్నారు.


## మన ముదిరాజ్ బిడ్డలను వార్డు మెంబర్ లు, సర్పంచ్ లుగా గెలిపించాలని : రోటం భూపతి ముదిరాజ్

జనసముద్రంన్యూస్, డిసెంబర్ 10

ముదిరాజ్ బంధువులకు నమస్కారములు, మన ప్రాంతంలో స్థానిక సంస్థల వార్డు మెంబర్లు సర్పంచులకు ఎన్నికలు జరుగుతున్న విషయము అందరికీ తెలిసిందే ఈ ఎన్నికలు పార్టీలకు అతీతంగా జరుగుతాయి వివిధ పార్టీల గుర్తులు ఉండవుగ్రామాలలోవివిధపార్టీలపేరుతోముదిరాజులను ముదిరాజులే ఓడించడానికి ప్రయత్నిస్తున్నారు ఇది పార్టీ నిర్ణయం అని చెబుతున్నారు,

మరి ఈ పార్టీలే మన జాతి వారికి ఎంపీగా గాని ఎమ్మెల్యేలుగా గానిఎమ్మెల్సీలుగా కానీ అవకాశం కల్పించరు.

కనీసం గ్రామస్థాయిలోనైనా మన నాయకత్వాన్ని రుజువు చేసుకోవడానికి పెంపొందించడానికి మంచి అవకాశంగా భావించి పార్టీ ఏదైనాప్పటికీ మన ముదిరాజ్ బిడ్డలను గెలిపించాలని కోరుతున్నాను.



ముదిరాజుప్రజలంతాదయచేసిఏవిధమైనప్రలోభాలకు లొంగకుండా ముదిరాజు బిడ్డలనే గెలిపించాలని శ్రీశ్రీశ్రీ పురూరువ వంశ ముదిరాజ్ అన్నదాన సమాజంఅధ్యక్షులు, ఆల్ ఇండియా కోలి(ముదిరాజ్) సమాజం వర్కింగ్ ప్రెసిడెంట్ రోటం భూపతి ముదిరాజ్ విజ్ఞప్తి చేశారు.

## నేడు మాచర్ల కోర్టులో లొంగిపోనున్న పిన్నెల్లి బ్రదర్స్



జనసముద్రంన్యూస్, మాచర్ల , డిసెంబర్ 10

ఇటీవల జరిగిన టీడీపీ నేతల జంట హత్య కేసులో ఏ6 పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఏ7 పిన్నెల్లి వెంకటరామిరెడ్డి లు 2 వారాల్లోగా లొంగిపోవాలని సుప్రీంకోర్టు ఇటీవల ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో నేడు(గురువారం) కోర్టులో పిన్నెల్లి బ్రదర్స్ లొంగిపోనున్నారు.